# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 02 అక్టోబర్ 2023


## సీనియర్ సిటిజన్లకు ఘన సన్మానం

**బద్వేలు అర్బన్, అక్టోబరు 1, ప్రభాతవార్త**



ఇంటర్‌నేషనల్ డే ఆఫ్ ఓల్డర్ పర్సన్ సందర్భంగా బద్వేలు సీఎస్ఐ సెయింట్ పాల్ పట్టణ ఆలయంలో రెవ నంద ఐసక్, రెవ ఎం.ఎఫ్.ఎస్.ఆనందకుమార్, గురువర్యుల అధ్యక్షతన సంఘంలోని సీనియర్ సిటిజన్లకు పుష్ప గుచ్ఛం అందించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్లను ఆదర్శంగా తీసు కోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులను బాగాచూసుకోవాలని బద్వేలు పట్టణంలో ఓల్డేజ్ హోంలు ఎక్కువగా ఉన్నాయని వారిని విస్మరించడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఐ సెయింట్ పాల్ చర్చి సెక్రటరీ ఎడ్వర్డ్, కోశాధికారి సునీల్‌కుమార్, ప్రేమ్, స్వరాజ్, సిరంగి, దేవానందం, జ్యోతి, సుజాత, మహిళా విభాగం కార్యదర్శి జీఆర్ జజానకమ్మ, ఆలయ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటర్ల పాత్ర ఆదర్శప్రాయం

### - డీఆర్వో సత్యనారాయణ

**రాయచోటి, అక్టోబరు, 1, ప్రభాతవార్త:**



భారతదేశ ప్రజాస్వామ్య పరిరక్షణలో 80 సంవత్సరాలు నిండిన ఓటర్ల పాత్ర ఆదర్శప్రాయమని అన్నమయ్య జిల్లా డీఆర్వో సత్యనారాయణ తెలిపారు. అక్టోబరు 1న అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లాలో 80 సంవత్సరాలు నిండిన వృద్ధ ఓటర్లకు స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలు నందు సన్మానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్వో సత్యనారాయణ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అక్టోబరు 1న అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో 80 ఏళ్ల పైబడిన ఓటర్లకు సన్మానం నిర్వహించామని తెలిపారు. వీరి అడుగుజాడల్లో నడవాలని ప్రజలకు ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కలెక్టరేట్‌లోని ఎలక్షన్ సెల్ సిబ్బంది, సన్మానించిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### ఇన్సూరెన్స్, ఎలక్ట్రిక్ స్కూటరు, ఫుట్‌బాల్ ఆన్‌లైన్‌లో

# బహుమతులంటూ మోసాలు

## - సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - ప్రజలకు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

**కడప క్రైం, అక్టోబరు 1, ప్రభాతవార్త:**



సైబర్ నేరగాళ్లు వివిధ రకాలుగా అమాయకులను మోసగిస్తూ నగదు కాజేస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ పేర్కొన్నారు. కడప నగరానికి చెందిన పలువురు ప్రముఖులు, వైద్యులు టెలిగ్రాం యాప్ ద్వారా పెట్టుబడులు పెట్టి అధిక ఆదాయం వస్తుందంటూ సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి అత్యాశతో అపరిత లింకులు క్లిక్ చేసి రూ.కోట్లలో సొమ్మును బాధితుల ఖాతాల నుంచి దోచేశారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు.

**ఓలా ఎలక్ట్రిక్ స్కూటరు విక్రయిస్తున్నామంటూ సైబర్ మోసగాళ్ల వల**

ఔత్సాహిక వినియోగదారులు ఆన్‌లైన్‌లో ప్రొడక్ట్స్ కోసం వెతికే సమయంలో మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వివరాలు ఆన్‌లైన్‌లోని వ్యక్తి ఇటీవల ఓలా ఎలక్ట్రిక్ స్కూటరు కొనుగోలు చేసేందుకు గూగుల్‌లో వెదకగా కంపెనీ ప్రతినిధి పేరుతో ఒక ఫోన్ నంబరు కనపడింది. సదరు వ్యక్తితో మాట్లాడగా ఆధార్‌కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు, ఫొటో తదితర ఆధారాలను వాట్సాప్ చేయాలని అలాగే రూ.లక్ష కడితే వాహనం పంపిస్తామని మాయమాటలు చెప్పాడు. నమ్మిన బాధితుడు రూ.లక్ష తొలి విడతగా చెల్లించాడు. మరుసటిరోజు మళ్లీ ఫోన్ చేసి రూ.20వేలు డెలివరీ ఛార్జీలు చెల్లించాలని చెప్పి బాధితుడి నుంచి మరో సారి డబ్బులు వేయించుకొని స్పందించకపోవడంతో బాధితుడు మోసపోయినట్లు గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశాడని ఎస్పీ తెలిపారు. ఆన్‌లైన్ షాపింగ్ లిమిటెడ్ పేరిట స్క్రాచ్ కార్డులంటూ మోసం చేస్తున్నారని ఇలాంటి వాటి పట్లకూడా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. లోన్ యాప్‌ల మాయలో పడవద్దని మానసిక వేదనకు గురి కావద్దని తెలిపారు. ఉద్యోగాలు, యాడ్స్ ప్రమోషన్‌తో భారీ ఆదాయం సంపాదించుకోండి అంటూ మొబైల్‌కు మెసేజ్‌లు పంపి మాయ మాటలతో సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకొని బలి కాకూడదని ఎస్పీ సూచించారు. యూట్యూబ్‌లో యాడ్ ప్రమోషన్ ఉద్యోగం పేరిట ఘరానా మోసాలకు సైబర్ నేరగాళ్లు తెగబడుతున్నారన్నారు. ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీల పేరిట సైబర్ మోసాలు చేస్తున్నారని ఆధార్, వేలిముద్రలతో సైబర్ మోసాలు చేస్తున్నారని తస్మాత్ జాగ్రత్త అని ప్రజలకు ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు.

# సంక్షేమం, సుపరిపాలన, అభివృద్ధే ధ్యేయం

### నియోజకవర్గ ఎంపిపీలు, జడ్‌పిటిపిలు, పార్టీ కన్వీనర్ల సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**రాయచోటి, అక్టోబరు 1, ప్రభాతవార్త:**



ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాదనే లక్ష్యంగా సీఎం జగన్ పని చేస్తున్నారని వైఎస్ఆర్ సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాయచోటిలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో నియోజకవర్గంలోని ఎంపీపీలు, జడ్పీటీసీలు, పార్టీ కన్వీనర్లతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన మూడు నెలల్లో సచివాలయం, వాలంటీరు వ్యవస్థలను ఏర్పాటు చేసి ప్రజల చెంతకే పాలనను అందించారన్నారు. ఈ వ్యవస్థలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. 1.30లక్షల మందిని సచివాలయంలో శాశ్వత ఉద్యోగాల్లోనూ, 2.50లక్షల మందిని వాలంటీర్లుగా నియమించారన్నారు. సంక్షేమ క్యాలెండరును ప్రవేశపెట్టి షెడ్యూలు ప్రకారం చెప్పిన దాని కన్నా ఎక్కువగా చేశారన్నారు. అమ్మఒడి, ఫీజు రీఎంబర్స్‌మెంట్, ఆసరా, చేయూత, నేతన్న నేస్తం, కాపు నేస్తం, రజకులు, టైలర్లు, నాయీ బ్రాహ్మణులకు ఆర్థికసాయం వంటి కార్యక్రమాలను అమలు చేయడం హర్షణీయమన్నారు. ఈ ప్రభుత్వం కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా ప్రతి పేద వాడిని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో పని చేస్తోందన్నారు. 1.60 కోట్ల కుటుంబాలకు 10వేలప్రాంతాల్లో 15వేల జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ శిబిరాల్లో ప్రజల అనారోగ్య సమస్యలు గుర్తించి చికిత్సలు, శస్త్ర చికిత్సలు ఉచితంగా ఒక్క రూపాయి లేకుండా నాణ్యమైన వైద్యం చేయడం శుభ పరిణామమన్నారు. ప్రపంచం మెచ్చిన పథకం ఆరోగ్యశ్రీ అని 3255 జబ్బులకు ఈ పథకం కింద వైద్య సేవలు అందించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్‌బాషా, డీసీఎంఎస్ ఛైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటీల ఛైర్మన్‌లు వెంకటేశ్వర్లు, విశ్వనాథరెడ్డి, జడ్పీటీసీలు కవిత, వెంకటరమణ, వెంకటేశ్వరంరెడ్డి, పార్టీ మండల కన్వీనర్లు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, గడికోట జనార్ధన్‌రెడ్డి, పోలు సుబ్బారెడ్డి, రియాజుర్ రెహమాన్, మిట్టపల్లె యధుభూషణ్‌రెడ్డి, నాయకులు రమేష్‌రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి, మండల బీసీ నాయకుడు పల్లపు రమేష్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహ్మద్‌ఖాన్, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్య, గాలివీడు ఎస్‌కె.ఖాదర్ మొహిద్దీన్, ఎంపీటీసీ రామచంద్రారెడ్డి, సచివాలయ మెంబర్లు అంజనప్ప, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే చంద్రబాబు అక్రమ అరెస్టు

### - మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్‌కుమార్‌రెడ్డి



**రాయచోటి, అక్టోబరు 1, ప్రభాతవార్త**

రాబోయే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి అధికారం కోల్పోవడం ఖాయమని గ్రహించి చంద్రబాబు నాయుడు లాంటి గొప్ప వ్యక్తిని అక్రమంగా అరెస్టు చేయడం జరిగిందని ఇది చాలా దుర్మార్గమని రాయచోటి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రాయచోటి పట్టణం బోస్‌నగర్‌లోని తెదేపా కార్యాలయం ఆవరణలో రమేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్ష ఆదివవారం 19వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడుకు లోకేష్ బాబుకు పవన్ కల్యాణ్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక చంద్రబాబు నాయుడును అరెస్టు చేశారని వైఎస్ఆర్‌సీపీ దుర్మార్గాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు జగన్‌కు తగిన బుద్ధి చెబుతారన్నారు. చంద్రబాబుకు మద్దతుగా ప్రజలు అలుపెరగని పోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఒక నరకాసురుడిని చంపింది సత్యభామ అదే విధంగా ఒక మహిశాసురుని చంపింది చాముండేశ్వరి కాబట్టి మహిళా శక్తి ఎంత గొప్పదో గుర్తుంచుకోవాలన్నారు. ఇంటిలో నుంచి భువనేశ్వరి, బ్రహ్మణి బయటకు వస్తే మహిళల శక్తి తెలుస్తుందన్నారు. వారికి తెదేపా నాయకులు, కార్యకర్తల ప్రతి ఒక్కరూ మద్దతుగా అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె మాజీ మార్కెట్ ఛైర్మన్ రమేష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బోనమల ఖాదర్‌వల్లి, రామాపురం మండలాధ్యక్షుడు రవికుమార్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి రామకృష్ణగౌడ్, లక్ష్మీరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, సహదేవరెడ్డి, వెంకట రామిరెడ్డి, జయరాంరెడ్డి, కేశవ, రవిరెడ్డి, భగవాన్‌రెడ్డి, సుభాన్ బాషా, మహబూబ్ బాషా తెలుగుదేశం నాయకులు బాషా, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిశుభ్రతలో రాయచోటిని ఆదర్శంగా నిలుపుదాం

### - స్వచ్ఛతా హి సేవా ఎక్ తారీక్, ఏక్ గంటా కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



**రాయచోటి, అక్టోబరు, 1, ప్రభాతవార్త**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛతా హి సేవా ఏక్ తారిక్ - ఏక్ గంటా కార్యక్రమంలో భాగంగా రాయచోటి మున్సిపాలిటీలోని వీరభద్ర స్వామి ఆలయం సమీపంలోని జిల్లా పరిషత్ ఉర్దూ పాఠశాల వీధిలో నిర్వహించిన చెత్త తొలగింపు, పరిసరాల పరిశుభ్రతలో మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా, వీరభద్ర స్వామి ఆలయ ఛైర్మన్ పోలంరెడ్డి విజయ, కౌన్సిలర్లు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. వీధిలోని చెత్తను తోసి చెత్తను ఎత్తి ట్రాక్టరులో వేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ పరిశుభ్రతలో పట్టణం ఆదర్శంగా నిలిచేలా సమిష్టి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, కౌన్సిలర్లు ఆసీఫ్ అలీఖాన్, సాదిక్ అలీ, కొలిమి చాన్ బాషా, మదనమోహన్‌రెడ్డి, గౌస్‌ఖాన్, అల్తాఫ్, కసిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, సుగవాసి ఈశ్వర్, ప్రసాద్, ఫయాజ్ అహ్మద్, రియాజ్, జయన్న, నాయక్, భాస్కర్, జానం రవీంద్ర యాదవ్, గువ్వల బుజ్జిబాబు, రత్నశేఖర్‌రెడ్డి, గంగిరెడ్డి, నాగేంద్ర, మున్సిపల్ ఆర్ఐ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

**పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాలకు రూ.6లక్షలు చెక్కులు**

రాయచోటి పట్టణం మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహిస్తూ మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2లక్షలు చొప్పున మూడు కుటుంబాలకు రూ.6లక్షలు చెక్కులను ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### -మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్

**వైవీయూ, అక్టోబర్ 01, ప్రభాతవార్త:**

తన చట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఈ విషయాన్ని గుర్తించి పరిశుభ్రతను తమ భుజస్కంధాలపై వేసుకొని పచ్చదనాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని కడప మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఆదివారం కడప రైల్వేస్టేషన్ స్వచ్ఛ తాహి సేవా ఏక్ తారీక్ ఏక్ గంట కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తాను నివసించే ప్రాంత పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే దోమలు వృద్ధి చెందకుండా అనారోగ్యం సంభవించకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటకల్ సీనియర్ డివిజనల్ సేఫ్టి ఆఫీసర్ బి. చంద్రశేఖర్, డివిజనల్ మెడికల్ ఆఫీసర్ పి.శ్రీనివాసులు, ఎడిఇఎం కడప రాధకృష్ణయ్య, ఎడిఎస్‌టిఇ, కాత్యాయకుమార్ స్టేషన్ మాస్టర్ జె.శేఖర్‌కుమార్, టికెట్ ఇన్‌స్పెక్టర్లు ఉమర్, ఫైజులా డి. మధుసుధన్‌రావు, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కోకుల వెంకటరామిరెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీయర్స్, స్పోర్ట్స్ స్కూల్ స్టూడెంట్, ఎన్‌కెవైఎస్ యూత్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విత్తన విక్రయాలపై నిఘా ఎక్కడ..?

**దువ్వూరు, అక్టోబరు 1, ప్రభాతవార్త:**

మండల పరిధిలో ఇటీవల వర్షాలు రావడంతో రైతులు పంటల సాగుకు సిద్ధమవుతున్నారు. అయితే రైతులకు అవసరమైన విత్తనాలు లభించక అవస్థలు పడుతున్నారు. కొందరు వ్యాపారులు విత్తన విక్రయ లైసెన్సులు లేకుండా నేరుగా విక్రయిస్తున్నారు. ఆ విత్తనాలు నాణ్యత ఉన్నాయా లేదా అనే విషయాలను పట్టించుకోవడం లేదు. విత్తన విక్రయాలపై వ్యవసాయశాఖ నిఘా కరవైందని చెప్పవచ్చు. మండలంలో వ్యవసాయశాఖ తరుపున 15 రైతు భరోసా కేంద్రాలున్నాయి. ఆ పరిధిలో ఎవరు విత్తనాలు విక్రయిస్తున్నారు, ఎక్కడి నుంచి తెస్తున్నారనే విషయాలు అధికారులు పట్టించుకోకపోవడం విశేషం. ప్రైవేటు విత్తన వ్యాపారుల చేతులో రైతులు మోసపోతున్నారు. విత్తనాలు లైసెన్సు కలిగిన వారి నుంచి కొంటే మేలు జరుగుతుంది. కొనుగోలు చేసిన విత్తనాలలో నాణ్యత లేకపోవడం, మొలకెత్తకపోవడం, పంట దిగుబడి రాక నష్టపోతున్నారు. రెండు రోజుల నుంచి రైతులు పంటల సాగుకు సిద్ధమవగా కొందరు వ్యాపారస్థులు లూజుగా కేజీల ప్రకారం తూకాలు వేసి విక్రయిస్తున్నారు. కంపెనీ పేరు కానీ, బ్యాచ్ నంబరు, ప్యాకింగ్ విషయాలు లేకుండా విక్రయిస్తున్నారు. దీనిపై వ్యవసాయాధికారులు పట్టించుకోవడం లేదు. మండల పరిధిలో సుమారు 20వేల ఎకరాల్లో మినుము, జొన్న, మొక్క జొన్న పంటలు సాగయ్యే అవకాశం ఉంది. ఈ ఏడాది కేసీకినీరు రాకపోవడంతో అక్కడ కూడా ఆరు తడిపంటలే సాగు చేస్తారు. వీటన్నింటికీ వ్యవసాయశాఖ సబ్సిడీపై విత్తనాలు అందిస్తామని గతంలో ప్రకటించారు కానీ ఆప్రకటన ఏమైందో తెలియడం లేదు. దీంతో లైసెన్సులు లేని వ్యాపారులు రైతుల వద్దకు వెళ్లి తమ విత్తనాలు అంటగడుతున్నారు. కొంత మంది వ్యాపారస్థులైతే కౌంటరఉ తెరచి మరీ విక్రయిస్తున్నారు. వీరిపై నిఘా ఉంచి నాణ్యమైన విత్తనాలు అందేలా వ్యవసాయశాఖ చూడాల్సి ఉంది. ఆ విధంగా వ్యవసాయాధికారులు రైతులకు నాణ్యతగల విత్తనాలు అందించే ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.


**ఎంఎస్ స్వామినాథన్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి**

**రచయిత లెక్కల వెంకట్‌రెడ్డి 2లో**



**ఆకలిపై యుద్ధం ప్రకటించిన శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ 2లో**


## భారతి ఐ హాస్పిటల్లో అత్యాధునిక కంటి వైద్య సేవలు

### హాస్పిటల్ ప్రారంభంలో మంత్రి అంజాద్‌బాష, ఎమ్మెల్యే రవిరెడ్డి, మేయర్ సురేష్‌బాబు, ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి



**కడప కార్పొరేషన్ అక్టోబర్ 01, ప్రభాతవార్త**

కడపలో తొలిసారిగా అత్యాధునిక కంటి వైద్య సేవలు భారతి ఐ హాస్పిటల్, ఇన్సైట్ రిఫ్లేక్టివ్ సెంటర్ ద్వారా కడప ప్రజలకు అందుబాటులోకి తేవడం సంతోషించదగ్గ విషయమని డిప్యూటీ సీఎం ఎస్బి అంజాద్ భాష, కమలాపురం ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి, నగర మేయర్ కే సురేష్ బాబు లు అన్నారు. ఆదివారం స్థానిక ద్వారకా నగర్ లోని భారతి ఐ హాస్పిటల్‌లో ఇన్ సైట్ రిఫ్లెక్టివ్ సెంటర్ ను వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కడప ప్రజలకు అత్యధిక కంటి వైద్య సేవలను డాక్టర్ శివతేజ రెడ్డి, డాక్టర్ హారిక రెడ్డి లు అందుబాటులోకి తెచ్చారన్నారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు వినియోగించుకోవాలని వారు కోరారు. ప్రభుత్వం

(మిగతా 4వ పేజీలో)

# ఇసుక అక్రమ రవాణాకు అడ్డు అదుపులేదు

## ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి

**వేంపల్లె, అక్టోబరు 01, ప్రభాతవార్త**



పులివెందుల నియోజకవర్గంలో ఇసుక అక్రమార్కుల అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోతోందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి విమర్శించారు. వేంపల్లెలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వేంపల్లె, చక్రాయపేట మండలంలో పాపఘ్ని నది నుండి వందలాది లారీలతో ఇసుకను తరలించడం జరుగుతోందన్నారు. జేపీ సంస్థలకు అనుమతులు లేవని అధికారులు చెబుతున్నా రన్నారు. అయినా ఇసుకాసురులు పాపఘ్ని నదికి గర్భశోకాన్ని మిగుల్చుతున్నా రన్నారు. భవిష్యత్తులో రైతాంగానికి కూడా అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఒక్క అధికారి కూడా ఇసుక స్మగ్లర్లపై చర్యలు తీసుకోలేదన్నారు. ప్రతి రోజు 200 నుండి 300 లారీలతో ఒక్కొక్క టిప్పరు ఇసుక రూ.20వేల నుండి రూ.30వేలకు అమ్ముకుంటున్నారన్నారు. రెండు నెలలుగా పాపఘ్ని నది నుండి రూ.50కోట్ల ఇసుకను అధికార పార్టీ నాయకుల అండదండలతో స్మగ్లింగ్ చేయడం జరుగుతోందన్నారు. ఆఖరికి పత్రికా విలేకర్లు, ఎలక్ట్రానిక్ మీడియా వారు ప్రశ్నిస్తే 9మంది విలేకర్లపై దౌర్జన్యంగా కేసులు పెట్టారన్నారు. ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని హెచ్చరించారు. జిల్లా కలెక్టరును, ఎస్పీలను కలిసి పాపఘ్ని గర్భశోకాన్ని ఆపండి.. దానిలోని ఇసుకను తరలించకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తామన్నారు. గండి క్షేత్రంలో అవకతవకలకు అంతులేకుండా పోతోందన్నారు. కార్యనిర్వాహక అధికారి ఇష్టా రాజ్యంగా, అధికార పార్టీ కార్యకర్తలాగా వ్యవహరిస్తున్నారన్నారు. అన్నదాన కార్యక్రమానికి లక్షలాది రూపాయలు విరాళాలు ఇస్తోంటే దానికి లెక్కాచారం లేకుండా పోయిందన్నారు. శ్రావణమాసం సందర్భంగా భక్తులకు అన్నం పెట్టే పరిస్థితుల్లో లేరన్నారు. అర్హత లేకున్నా ముకుందారెడ్డిని ఈవోగా నియమించారని, ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర హైకోర్టులో పిటిషన్ వేస్తామని తెలిపారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని, చేయని తప్పుకు, చేయని స్కాంకు రాజకీయపరమైన దురుద్దేశంతో తెలుగుదేశం పార్టీని కకావికలం చేయవచ్చని జగన్‌మోహన్‌రెడ్డి భావిస్తున్నారని తెలిపారు. లోకేష్‌ను కూడా అరెస్టు చేయాలని కుట్రలు పన్నుతున్నారన్నారు. చంద్రబాబు, లోకేష్‌పై కుట్రలు చేసి అరెస్టు చేసినా, మరికొందరిని అరెస్టు చేసినా ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలుగుదేశం పార్టీ ప్రభంజనాన్ని జగన్‌మోహన్‌రెడ్డి ఆపలేరన్నారు.

## 19వ రోజుకు చేరుకున్న రిలే నిరాహారదీక్షలు

**జమ్మలమడుగు, అక్టోబరు, 1, ప్రభాతవార్త**

చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రిలే నిరాహారదీక్షలు ఆదివారానికి 19వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొని నాయకులు, కార్యకర్తలకు సంఘీభావం తెలిపారు. దీక్షల్లో క్లస్టరు, యూనిట్ ఇన్‌ఛార్జిలు బూతు ఇన్‌ఛార్జిలు బాల పుల్లారెడ్డి, దామోదర్, రాజశేఖర్, శివరారెడ్డి, రాజారెడ్డి, సుబ్బరామిరెడ్డి, దాదిశెట్టి శ్రీనివాసులు, మోహన్, మారుతీ, నాగిరెడ్డి, నాగ రాజు, తులసీ, రాజగోపాల్‌రెడ్డి, పుల్లారెడ్డి, విజయ్‌భాస్కర్‌రెడ్డి, గుర్రప్ప యాదవ్, మహేష్‌బాబు, రెడ్డి, పెద్దషేట్, దుర్గాప్రసాద్, మస్తాన్, వల్లీ, ప్రసాద్, బ్రహ్మయ్య, శేఖర్, మహేష్, జీకే గైబు, నాగరాజు, మునిస్వామి, కొండయ్య, సుధాకర్, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు. వారికి కడప పార్లమెంటు అధ్యక్షుడు లింగారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణా రెడ్డి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజకవర్గం క్లస్టర్ యూనిట్ ఇన్‌ఛార్జిలు, బూతు ఇన్‌ఛార్జిలు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.



## వైభవంగా మల్లాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



గోపవరం,అక్టోబర్ 1 ప్రభాతవార్త;

మండలంలోని వల్లెరవారిపల్లె శివార్లలోఉన్న అటవి లోతట్టు ప్రాంతంలో కొలువై ఉన్న మహిమాణ్వితమైన శ్రీ మల్లాలమ్మ తల్లికి ఆదివారం మడకలవారిపల్లె ప్రజలు ప్రత్యేక పూజలను నిర్వహించారు.గ్రామ ప్రజలు ఆనందోత్సాహాలతో మల్లాలమ్మ తల్లి దగ్గరికి వెళ్లి పూజలతో పాటు బోనాల మొక్కును చెల్లించారు.ఈ గ్రామ ప్రజలు సంవత్సరానికి ఒక్క మారు భక్తి శ్రద్దలతో ఆ తల్లికి పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.అనంతరం రుచికరమైన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.దైవాంశ సంభూతురాలైన ఆ తల్లిని దరి స్రించుకోవడం వల్ల కోరిన కోర్కెలు తీరుతాయిని సమీప గ్రామీణుల ప్రఘాడ నమ్మకం.ఆమె పేరు మీద ఏర్పాటైన మల్లాలమ్మ కోన బావి తరాల వారికి పర్యాటక కేంద్రంగా మారే అవకాశం ఉంది, ఇక్కడ కొండపై నుంచి వచ్చే నీటి ప్రవాహం సందర్శకులకు ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది,ఈ కోనలో ప్రత్యేక మహిమలు జరిగినట్లు పెద్దలు చెబుతున్నారు.ఆ గ్రామ పెద్దల పర్యవేక్షణలో మల్లాలమ్మ తల్లికి పూజలు ప్రశాంతంగా జరిగాయి.

## ఆర్టీసీ ప్రాంగణంలో బిజెపి స్వచ్ఛభారత్

రాజంపేట అక్టోబర్ 1, ప్రభాతవార్త

ప్రధాని మోడి పిలుపు మేరకు ఆదివారం రాజంపేటలో బిజెపి నేతలు ఆర్టీసీ బస్టాండు ప్రారంభంలో స్వచ్ఛభారత్ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. బస్టాండు పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను తీసి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఎం. రమేష్‌నాయుడు, అసెంబ్లీ ఇన్‌చార్జ్జి పి. రమేష్‌నాయుడు, పార్లమెంట్ కన్వీ నర్ సాయి లోకేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రధాని మోడి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని పిలుపు నిచ్చా రు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మధుకర్, పోతుగుంట నాగేశ్వర రావు, క్రిష్ణయాదవ్, పట్టుపోగుల ఆదినారాయణ, జి.కె. నాగరాజు, డి.ప్రభావతి పాల్గొన్నారు.

## 19వరోజు దీక్షల్లో టిడిపి నేతలు

రాజంపేట అక్టోబర్ 1, ప్రభాతవార్త



చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రాజంపేటలో చేపట్టిన దీక్షలు 19వరోజుకు చేరుకున్నాయి. ఆదివారం టిడిపి రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధి ప్రతాప్‌రాజు ఆధ్వర్యంలో జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చెంగల్‌రాయుడు మాట్లాడు తూ జగన్ సర్కార్‌కు పతనం ప్రారంభమైందని చెప్పారు. ప్రజలు గద్దె దించడం ఖాయమని తెలిపారు. దీక్షల్లో పార్టీ నాయకులు పి. కొండయ్యనాయుడు, పి. వెంకటేశ్వర్లు, అబూబకర్, గన్నె సుబ్బనర్సయ్య నాయుడు, బాపనయ్య నాయుడు, మల్లికార్జుననాయుడు పాల్గొన్నారు.

## టూవీలర్స్ మెకానిక్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం

రాజంపేట అక్టోబర్ 1, ప్రభాతవార్త



రాజంపేట పట్టణంలో టూవీలర్స్ మెకానిక్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని రాష్ట్ర అసోసి యేషన్ అధ్యక్షులు దాయినేని ధర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టూవీలర్ మెకానిక్‌ల సంక్షేమం కోసం అంకితభావంతో పని చేస్తామన్నారు. ప్రతి ఒక్కరు సహచర సభ్యుల సంక్షేమం కోసం పాటుపడాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు అలీఖాన్, తిరుపతి అధ్యక్షుడు మునిరెడ్డి పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శ్రమదానం

రాజంపేట అక్టోబర్ 1, ప్రభాతవార్త



స్థానిక చెన్నకేశవ స్వామి ఆలయంలో అన్నమాచార్య ఇంజినీరింగ్ విద్యార్థులు ఆదివారం ఎన్ఎస్ క్యాంపును నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో వ్యర్థాలు, ముళ్ల కంపెలు తొలగించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ ఆలయ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ ఓబులపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగన్ దుష్టపాలనకు ప్రజలే మోత మోగిస్తున్నారు

### టిడిపి సీనియర్ నేత జగన్‌మోహన్‌రాజు

రాజంపేట అక్టోబర్ 1, ప్రభాతవార్త



రాష్ట్రంలో అవి నీతి అరాచక పాలన చేస్తున్న ముఖ్యమంత్రి జగనన్ సర్కారుకు ప్రజలే మోత మోగించి గద్దె దింపడం ఖాయమని సీనియర్ నేత జగన్‌మోహన్ రాజు పేర్కొన్నారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోత మోగిద్దాం కార్యక్రమం రా ష్ట్ర వ్యాప్తం గా విజయవంతమైందన్నారు. ప్రజలు స్వచ్ఛం దంగా పాల్గొని జగన్ పాలనలో తమకున్న అసంతృప్తిని తెలియజేశారని పేర్కొన్నారు. జగన్ నిరకుశ పాలన మితిమీరిందన్నారు. ప్రజలంతా చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిగా కోరుకుం టున్నా రని చెప్పారు. గాంధీ జయంతి రోజు సత్యాగ్రహాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రజలు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కల్లుగీత రాష్ట్ర ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమర వెంకటనర్సయ్య, తెలుగు యువత నాయకులు సతీష్‌రాజు, వెంకటరమణ, హరినాథరెడ్డి, నాగేంద్ర పాల్గొన్నారు.

## జాతీయ వయోవృద్దుల ఓటరు దినోత్సవం

ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు, 1, ప్రభాతవార్త:



శ్రీనివాసనగర్-1, బాలాజీ కల్యాణ మండపంలో ఆదివారం జాతీయ వయోవృద్దుల ఓటరు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భం గా 80 సంవత్సరాలు నిండిన వయోవృద్దులం దరికీ శాలువా కప్పి పూలదండ వేసి సన్మానించారు. 18 సంవత్సరాలు నిండిన యువ కులందరూ కొత్తగా ఓటరు కార్డు దరఖాస్తు చేసుకోవాలని కోరడం జరిగింది. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు వినియోగించుకోవాలని కోరారు.

## గూడ్స్ రైలు ఢీకొని వ్యక్తి మృతి

ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు, 1, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్ వద్ద గల రైలు పట్టాలపై గూడ్స్ రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతున్ని గుర్తించిన వారు ఎర్రగుంట్ల సీఐ రారాజును సంప్రదించాలని ఆయన కోరారు.

## ఎంఎస్ స్వామినాథన్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి

### రచయత లెక్కల వెంకట్‌రెడ్డి

మైదుకూరు అక్టోబర్ 1, ప్రభాతవార్త



విద్యార్థులకు ఎం.ఎస్ స్వామినాథన్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని ప్రముఖ కవి, రచయిత లెక్కల వెంకటరెడ్డి కోరారు. ఆదివారం మైదుకూరు పట్టణంలోని లాస్య కంప్యూటర్ కోచింగ్ సెంటర్లో ప్రపంచ భారత శాస్త్రవేత్త ఎం.ఎస్ స్వామినాథన్ సంతాప కార్యక్రమాన్ని ప్రజాపక్షం సిపిఐ ,రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభకు రైతు సంఘం నాయకుడు గోసెట్టి వెంకటరమణయ్య అధ్యక్షత వహించారు. సభలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన కవి రచయిత లెక్కల వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎం.ఎస్ స్వామి నాథన్ రైతు కమిటీ సిఫారసును తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. యువ రచయిత, బొమ్మి శెట్టి రమేష్ మాట్లాడుతూ బావి శాస్త్ర వేత్తలకు ఎమ్.ఎస్ స్వామినాథన్ ఆదర్శప్రాయుడని కొనియాడారు. కడప జిల్లా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి లేవాకు రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎంఎస్ స్వామినాథన్ రైతులకు ఎనలేని సేవలు చేశారని అన్నారు. సభలో పలువురు వక్తులు ఉపన్యచారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిపిఐ కార్యవర్గ సభ్యులు పి.శ్రీరాములు, ఏఐపీయూసీ నియో జకవర్గ అధ్యక్షుడు పోతిరెడ్డిభాస్కర్, ఏఐపియుసి నియోజకవర్గ కార్యదర్శి, న్యాయవాది ఆకుల వెంకట శివరాం, బాలసుబ్బయ్య షావల్లి, బివి శ్రీని వాసులు, చేతన్, రైతు సంఘం నాయకులు లెక్కల శ్రీనివాసులురెడ్డి, వీరనారా యణరెడ్డి పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలో వుయ్ లవ్ రీడింగ్ కార్యక్రమం

మైదుకూరు అక్టోబర్ 1, ప్రభాతవార్త



పాఠశాల విద్యార్థులకు 3వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఫౌండేషన్ రీడింగ్ అక్షరాస్యత నైపుణ్యాలను ప్రోత్సహించడానికి "వుయ్ లవ్ రీడింగ్" ప్రత్యేక ప్రచారాన్ని అమలు చేయాలని ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది, ఇందులో భాగంగా ఆదివారం మైదుకూరులోని జెడ్పి బాలుర ఉన్నత పాఠశాలలో మైదుకూరు శాఖ గ్రంథా లయ అధికారి సందీప్, పాఠశాల గణిత ఉపాధ్యాయుడు సూర్యనారాయణ రెడ్డి సమక్షంలో విద్యార్థులకు పుస్తక పఠన కార్యక్రమం నిర్వహించారు, విద్యా ర్థులు కథలు విజ్ఞాన పుస్తకములను చదివారు, ప్రతి వారము ఈ కార్య క్రమము నిర్వహించడం జరుగుతుందని గ్రంథాలయ అధికారి సందీప్ తెలిపారు.

## విద్యార్థులకు సామాజిక సేవ అవసరం

బద్వేల్ అక్టోబర్ 1, ప్రభాతవార్త



విద్యార్థులకు విద్య తో పాటు సామాజిక సేవలో పాల్గొనడం అవసరమని జూనియర్ సివిల్ జడ్జ్ గాయత్రి అన్నారు , బిజీ వేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వచ్ఛ సేవ కార్యక్రమం జూనియర్ సివిల్ కోర్టు ఆవరణంలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ సివిల్ జడ్జి గాయత్రి మాట్లాడుతూ విద్యార్థులకు విద్య ఎంత అవసరమా సమాజంలో సామాజిక సేవ కూడా అంతే అవసరమని అన్నారు. విద్యార్థి దశ నుంచి సామాజిక సేవలో పాల్గొంటే దేశ అభివృద్ధికి తోడ్పాటు అందించే కృషి వారిలో ఉంటుందన్నారు. ఎస్ బి ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల శ్రమదానం దేశాభివృద్ధికి పాటుపడుతుందని ఆన్నారు, కార్యక్రమంలో సమన్వయ కర్తలు దొరస్వామి నాయక్, ఈశ్వరయ్య ,మహేష్, సీనియర్ న్యాయవాది ఓబుల్ రెడ్డి, విద్యార్థులు ,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు

## బద్వేలు కొనసాగుతున్న నిరాహారదీక్షలు

బద్వేల్, అక్టోబర్ 1, ప్రభాతవార్త

చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బద్వేల్ లో చేపడుతున్న నిరాహార దీక్షలో ఆదివారం గోపవరం మండలానికి చెందిన నాయకులు దీక్షలు చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే విజయమ్మ యువనేత రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న దీక్షలు రోజురోజుకీ ఉధృతంగా మారుతున్నాయి. ఈ సందర్భంగా గోపవరం మండల నాయకులు మాట్లాడుతూ చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కోలేక వైసీ ప్రభుత్వం అరెస్టు పేరుతో భయపడితే భయపడేందుకు చంద్రబాబు ఒక వ్యక్తి కాదని ప్రజల్లో ఉన్న సమూహ శక్తి అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కుట్ర రాజకీయాలను ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారు అన్నారు. చంద్రబాబును, లోకేష్ కు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక ఎక్కడ ప్రజల ఆదరిస్తారని భయంతో చంద్రబాబుపై వారి కొడుకు లోకేష్ పై లేనిపోని కేసులు పెట్టి జైలుకు పంపి పబ్బం కడుక్కుంటున్నారు. కానీ నిధారణ ఆరోపణలు ఎప్పటికీ నిలవలేవని ఇప్పటికే ప్రజల్లో విశేష స్పందన వస్తుందని రాబోయే రోజుల్లో చంద్రబాబు ఈ రాష్ట్రాన్ని పరిపాలించడం తధ్యమని అన్నారు.

## పోరుమామిళ్ళలో స్వచ్ఛతా హి సేవ

పోరుమామిళ్ళ,అక్టోబర్ 1 ప్రభాతవార్త;

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకూ కడప డిఎఫ్ఓ సందీప్‌రెడ్డి ఆదేశాల మేరకూ ఆదివారం అటవీ శాఖా కార్యాలయం దగ్గర స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు.పోరుమామిళ్ళ అటవీ క్షేత్రాదికారి వెంకటరమణా రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సుబ్రతను పాటించడం వల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఎక్‌తారీక్ క ఎక్ గంటా స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు.కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ కృష్ణ,బీట్ అదికారులు, రేంజ్ సిబ్బంది,ప్రొటెక్షన్ ఫోర్స్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటి-విజయవాడ మధ్య ఆర్టీసీ స్టార్ లైనర్ స్లీపర్ బస్సులు నడపాలి

రాయచోటి, అక్టోబరు, 1, ప్రభాతవార్త:

ఏపీ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నడిపే స్టార్ లైనర్ స్లీపర్ బస్సులను రాయచోటి డిపో నుంచి హైదరా బాదు, విజయవాడ, విశాఖపట్నం వరకు నడపాలని రాయచోటి మం డల లీగల్ సర్వీసెస్ అథారిటీ కమిటీ మాజీ సభ్యులు ఎర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాయ చోటి పట్టణం అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఏర్పడి మరింత ప్రాధాన్యత సంతరించుకున్న నేపథ్యంలో మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించుకోవాల్సి న ఆవశ్యకత ఏర్పడిందని ఆయన తెలిపారు. ప్రైవేటు ట్రావెల్స్ అధిక ఛార్జీల దోపిడీని అరికట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రైవేటు ట్రావెల్స్‌ను ప్రభుత్వం నిషేధించాలని డిమాండ్ చేశారు.

## చట్టానికి కళ్లు లేవు.. న్యాయానికి సంకెళ్లు

కమలాపురం, అక్టోబరు 1, ప్రభాతవార్త:

చట్టానికి కళ్ల లేవని అందుకే న్యాయానికి సంకెళ్లు వేశారని చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు తోడుగా మేము సైతం అంటూ రిలే నిరాహారదీక్షల్లో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమలాపురం టీడీపీ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపులకు 5% రిజర్వేషన్ కల్పించి అసెంబ్లీలో తీర్మాణం చేసి పార్లమెంటుకు పంపించిన ఘనత చంద్రబాబుదే అన్నారు. 2004లో కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో 14వ కాలంలో బలిజను బీసీలు చేస్తామని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మోసం చేశారని గుర్తు చేశారు. 2009లో కూడా బలిజలను మోసం చేసి అనంత లోకాలలో కలిసి పోయారన్నారు. నేడు వైసీపీ బలిజలను మోసం చేసి ఎటువంటి గుర్తింపు ఇవ్వకుండా బలిజలను కేసులో పెట్టడం భయబ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు.

## మైదుకూరు రకం పసుపు అభివృద్ధికి ప్రయత్నించండి

### బిజెపి నాయకులు బీపీ ప్రతాప్‌రెడ్డి

మైదుకూరు అక్టోబర్ 1, ప్రభాతవార్త



నరేంద్రమోడీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం పసుపు పంటకోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చెశారని మైదుకూరు రకం పసుపు అభివృద్ధి కోసం ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టాలని బీజేపీ సీనియర్ నాయకులు బీపీ ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. పసుపు వ్యాపారులు కోసం కాకుండా మైదు కూరు ప్రాంత రైతులకు ప్రయోజనం కలిగించేలా ప్రయత్నం చెయ్యాలని స్థానిక శాసనసభ్యులు, కడప లోకసభ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు ఇకనైనా కనికరించి మైదుకూరు నియోజకవర్గ వాణిజ్య పంటల పైన దృష్టి పెట్టాలని - పసుపు మైదుకూరు నుండి దుగ్గిరాలకు అక్కడి నుండి ఆర్మూరుకు వెళుతుందన్నారు. ఈ చిన్న విషయం గౌరవ ప్రజాప్రతినిధులు గమనించక పోవడం వలన ఆర్మూరుకు పసుపు బోర్డు తరలిపోయిందని మన చెతకాని తననికి దుఃఖిస్తూ పసుపు బోర్డు ఏర్పాటుతో మైదుకూరు పసుపుకు మంచి రోజులు వస్తాయని ఆశిస్తున్నానని అన్నారు.

## టిడిపి నిరసనలపై ఎమ్మెల్యే చురకలు

ప్రొద్దుటూరు అక్టోబర్ 1, ప్రభాతవార్త



టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టు కు నిరసనగా ప్రొద్దుటూరు టిడిపి నాయకులు చేసిన నిరసనలు కొత్త పోకడలు తొక్కుతున్నాయన్నారు. ఆదివారం ఉదయం అధికారిక కార్యక్రమ అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర టిడిపి పిలుపుమేరకు ప్రొద్దుటూరు టిడిపి నాయకులు చేసిన నిరసనలపై చురకలు అందించారు. ఏ రాజకీయ పార్టీ అయినా నిరసనలు తెలపాలంటే కడుపు మార్చుకోవడం అర్థమగ్న ప్రదర్శనలు మౌనం దాల్చడం లాంటి కార్యక్రమాలు చూసామన్నారు కానీ టిడిపి నాయకులు గరిటలు కొట్టడం రామేశ్వరం తిరుణాలలో చిందులు వేయడం డబ్బులు కొట్టడం లాంటి కార్యక్రమాలు దేనికి దారితీస్తున్నాయో అర్థం కావడం లేదన్నారు ప్రజాస్వామ్యంలో ఇలాంటి అర్థం పడటం లేని నిరసనల వల్ల ప్రజలు చేయించుకుంటున్నారని, చంద్రబాబు జైలుకు వెళ్లాడని సంతోషం వ్యక్తం చేస్తున్నారా నిరసన చేస్తున్నారా అర్థం కాలేదు అన్నారు ఇప్పటికైనా టిడిపి నాయకులు నిరసనలను నిరసనలు గానే చేయాలని సూచించారు.

## పరిసరాల పరిశుభ్రతతో పాటు స్వచ్ఛమైన ఆలోచనలు ఉండాలి

### ఎమ్మెలే రాచమల్లు

ప్రొద్దుటూరు అక్టోబర్ 1, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరూ వ్యక్తిగత సుభ్రత, పరిసరాల పరిసుభ్రతతో పాటు స్వచ్ఛ మైన ఆలోచనలు కలిగినప్పుడే స్వచ్ఛ ప్రొద్దుటూరు స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ స్వచ్ఛ భారత్ ను చేయవచ్చని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం స్థానిక తాత్కాలిక నూతన కూరగాయల మార్కెట్‌లో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగ రాజు, మున్సిపల్ కమిషనర్ పివి రమణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ తాహి సేవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రతతో పాటు స్వచ్ఛ మైన ఆలోచనలు చేసినప్పుడే స్వచ్ఛభారత్ సాధ్యమవుతుందని తెలిపారు. ఇందులో భాగంగా కూరగాయల మార్కెట్‌లో స్వచ్ఛతాహి సేవ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని వివరించారు. ప్రతి ఒక్కరూ తమ తమ ప్రాంతలను పరి శుభ్రత పాటించాలి అని కోరారు. మున్సిపల్ కమిషనర్ రమణయ్య మాట్లాడుతూ స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా ప్రజలను చైతన్యం చేసేందుకు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, పద్మశాలీయ కార్పొరేషన్ ఛైర్మన్ జింకా విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ఎన్ జాఫర్ హుస్సేన్, గౌరవ అధ్యక్షులు వలీ బాష, వర్కింగ్ అధ్యక్షుడు దాదాపీర్, ఉపాధ్యక్షులు వేణు గోపాల్ రెడ్డి, కార్యదర్శి ఖాసిం, కోశాధికారి మహేంద్ర పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాలలో స్వచ్ఛభారత్

మైదుకూరు అక్టోబర్ 1, ప్రభాతవార్త



స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా మనదేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు భారతీయ జనతా పార్టీ మైదుకూరు నియోజక వర్గం పరిధిలోని చాపాడు మండలం కస్తూరిభా గాంధీ పాఠశాల నందు విద్యార్థినులతో కలిసి మండల అధ్యక్షులు బొగ్గుల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మరియు చాపాడు మండలం ప్రధాన కార్యదర్శులు లింగందిన్నె చిన్నగోపాల్ రెడ్డి, లోమడ సుబ్బరామిరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి లక్ష్మయ్య, కిసాన్ మోర్చా మండల కార్యదర్శి పాలగిరి ఎల్లారెడ్డి, భారతీయ జనతా యువమోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు బొగ్గుల చంద్ర ఓబులరెడ్డి, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి, పరమేశ్వర్ రావు మరియు కస్తూరిబా గాంధీ హాస్టల్ విద్యార్థినులు పాల్గొన్నారు

## చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజలకు వివరిస్తున్న ప్రవీణ్

ప్రొద్దుటూరు అక్టోబర్ 1, ప్రభాతవార్త



బాబుతో నేను అంటూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు పై ప్రజలకు వివరిస్తూ ప్రొద్దుటూరు పట్టణంలోని 36 వార్డ్ లో టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. స్కిల్ కేసులో ఎలాంటి ఆధారాలు లేకుండా అవినీతి చేశాడంటూ చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేసిన వైనాన్ని ప్రజలకు వివరించారు. కేవలం కక్ష్య సాధింపులో భాగంగానే చంద్రబాబు జైలు పాలు చేసి జగన్ రాక్షస ఆనందం పొందుతున్నాడని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమా బాలయ్య, సోమా తిరుమలనాథ్, సోమా తిరుమలయ్య, సోమా పెద్ద తిరుమలయ్య , సారధి, బాలాజీ, బాషా, ముని కృష్ణా, పాణ్యం సుబ్బా రాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్, మధుబాబు, నాగ సుబ్బారాయుడు, పెన్నా నగర్ మజీద్, గోపవరం గగ్గుటూరి గౌస్ మొహిద్దిన్, భగత్ సింగ్ కాలనీ పట్నం మాభాష అమృత నగర్ పాలసుబ్బ రాయుడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## నారా బ్రాహ్మిణిని కలిసి మద్దతు తెలిపిన రజకసంఘం నాయకులు

ప్రొద్దుటూరుఅర్బన్ అక్టోబర్ 1, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు దొరసాని పల్లెకు చెందిన బిసి రాష్ట్ర రజక నాయకులు ఆదివారం రాజమండ్రిలో నారా బ్రాహ్మణిని కలిసి చంద్రబాబు అరెస్ట్ చట్టవ్యతిరేకమైన చర్య అని,చంద్రబాబు కుటుంబానికి తాము ఎల్లవేళలా మద్దతుగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో రజకసంఘం రాష్ట్ర నాయకుడు సుబ్బారాయుడు, కడపజిల్లా రజకసంఘ నాయకుడు పుల్లయ్య, సభ్యులు పాల్గొన్నారు.

## ఆకలిపై యుద్ధం ప్రకటించిన శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్

ప్రొద్దుటూరుఅర్బన్ అక్టోబర్ 1, ప్రభాతవార్త



స్థానిక శ్రీరాములపేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఆదివారం ఇటీవలె దివంగతులైన హరిత విప్లవ పితామహుడు యంయస్ స్వామినాథన్ కు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారి చిత్రపటానికి డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ స్వామినాథన్ అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థ డైరెక్టర్ గా, కేంద్రం వ్యవసాయ మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి వరి,గోధుమ, బంగాళాదుంప, జనపనార మొదలైన వాటి జన్యులపై పరిశోధన చేసి భారత దేశ విజ్ఞాన మహోన్నతిని ప్రపంచానికి చాటారన్నారు. కార్యక్రమంలో కవి జింకా సుబ్రహ్మణ్యం, ప్రముఖ చిత్రకారుడు తుపాకుల మహేష్, ఉపాధ్యాయ నాయకులు సూరారెడ్డి, మాధవరెడ్డి,సాయి కుమార్,భాషహరి తదితరులు పాల్గొన్నారు.

## మనిషి తప్పులు చేయడం వల్ల గుండె జబ్బులు వస్తాయి

### గుండె వైద్య నిపుణులు డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి

ప్రొద్దుటూరుఅర్బన్ అక్టోబర్ 1, ప్రభాతవార్త



జనవిజ్ఞాన వేదిక ప్రొద్దుటూరు ఆధ్వర్యంలో 'గుండె సమస్యలు - జాగ్రత్తలు - పరిష్కారాలు' అనే అంశంపై సదస్సును ఆదివారం జెవివి ఆఫీసు నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెవివి ఉపాధ్యక్షుడు వేంపల్లి రాజ శేఖర్ అధ్యక్షత వహించారు. ఇటీవల మరణించిన హరితవిప్లవం పితా మహుడు స్వామినాథన్ మృతికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధి డాక్టర్ పాతకోట శ్రీనాథరెడ్డి మాట్లాడుతూ స్మోకింగ్ చేయడం వల్ల గుండె ప్రమాదం పెరుగుతుందని స్మోక్ చేయడం వల్ల 3-4 రెట్లు రిస్క్ ఎక్కువ ఉంటుందని రక్తనాళాలలో రక్తం గడ్డడం జరుగునని స్మోక్ చేసే వ్యక్తి పక్కన ఉండడం వల్ల కూడా ప్రమాదం పెరుగుతుందన్నారు. పుట్టుకతో గుండెజబ్బులు కూడా వస్తున్నాయని,గుండె కండరాలు పెద్దవి కావడం వల్ల మనిషికి ప్రమాదమని, మద్యం తాగడం వల్ల గుండె కండరాలు పెద్దది కావడం జరుగుతుందన్నారు. డయాబెటిస్, హైబిపి సైలెంట్ కిల్లర్స్ అని డయాబెటిస్ ఉన్నవారికి గుండెనొప్పి తెలియదు కావున ఆలస్యంగా గుర్తించడం వల్ల హార్ట్ ఫెయిల్యూర్ అవుతుందన్నారు. స్నానం చేసే సమయంలో ఆయాసం వస్తే పరీక్షలు నిర్వహించుకోవాలని వంశపారం పర్యంగా గుండె జబ్బులు ఉన్న వారు ముందస్తు పరీక్షలు చేయించుకుంటూ ఉంటాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోలంకి శ్రీరాములు, హేమంత్, జిల్లా సమత కన్వీనర్ దేవమణి, జెవివి నాయకులు సూర్యనారాయణ రెడ్డి, రాజేష్, ఉషారాణి, మాధవి, పెంచలయ్య, ఈశ్వర్ రెడ్డి, కృష్ణవేణి, జింకా సుబ్రమణ్యం కో- ఆర్డినేటర్స్ అక్షయ, జాహ్నవి పాల్గొన్నారు.

## బీజేపీలో పెద్ద ఎత్తున చేరికలు..

కడప కార్పొరేషన్, అక్టోబరు 1, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పెద్ద ఎత్తున బీజేపీలో చేరుతున్నారని జిల్లా బీజేపీ అధ్యక్షులు శశిభూషణ్‌రెడ్డి, ఏపీ బీజేపీ స్టేట్ సెక్రటంరీ బాలకృష్ణ యాదవ్, అనంతపురం ఇన్‌ఛార్జి శ్రీనాథ్‌రెడ్డిలు అన్నారు. బీజేవైఎం నేతలు ప్రతాప్‌రెడ్డి, భరత్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఆదివారం యువ నేతలు కాశీ, బాలాజీ, ఖాజా, శివారెడ్డి, కాశీవిశ్వనాథ్, రాణా ప్రతాప్, రాజేష్, శ్రీకాంత్‌వర్మ, గోపి, ఖాసీం, రవి, నవీన్, చరణ్, శ్రీను, లక్ష్మయ్య, భాస్కర్‌రెడ్డి, వర్గం పెద్ద ఎత్తున బీజేపీలో చేరడం జరిగింది. ముందుగా బీజేపీ నాయకులు బుద్దాయపల్లి ఆంజనేయస్వామి దేవాలయం నుంచి చెన్నూరు లక్ష్మీనగర్ సభాస్థలి వరకు పాదయాత్రగా వెళ్లారు. ఈ కార్యక్రమానికి బీజేవైఎం స్టేట్ సెక్రటరీ పవన్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్, జిల్లా, మండల నాయకులు హాజరయ్యారు.

## మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి కార్యదర్శిగా షేక్ ఖాజాహుసేన్

రామాపురం, అక్టోబరు 1, ప్రభాతవార్త:

మండలంలోని నీలకంఠారావుపేటకు చెందిన షేక్ ఖాజాహుసేన్ అన్నమయ్య జిల్లా మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి కార్యదర్శిగా ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఖాజాహుసేన్ మాట్లాడుతూ ఇటీవల విజయవాడలో జరిగిన మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యవర్గంలో రాష్ట్ర అధ్యక్షులు ఫరూక్ ముక్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తనను అన్నమయ్య జిల్లా మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి కార్యదర్శిగా ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## బాబుతో మేము కరపత్రాలు పంపిణీ

### టిడిపి రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నాగమునిరెడ్డి

సిద్ధవటం అక్టోబర్ 01, ప్రభాతవార్త



మండల పరిధిలోని మాధవరం మేజర్ గ్రామ పంచాయతీలోని పార్వతీపురం గ్రామంలో గంట నరహరి ఆదేశాల మేరకు బాబుతో మేము అనే కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి ఈ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు అవినీతి గురించి ప్రజలకు చెబుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ రాబోవు రోజుల్లో తెలుగు దేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరడమైనది చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు తెలుపుతూ కరపత్రాలు పంపిణీ చేశారు కార్యక్రమంలో టిడిపి రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి అండ్లూరి నాగమునిరెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి గంజి సుబ్బరాయుడు, తెలుగు యువత కార్యదర్శి జింకశివ, బండి ఓబులేసు, సాదు వెంకటేశు, కొండవీటి సింహం, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జాతీయ బిసి సంక్షేమం ప్రొద్దుటూరు నియోజకవర్గం కమిటీ ఎన్నిక

ప్రొద్దుటూరుఅర్బన్ అక్టోబర్ 1, ప్రభాతవార్త



స్థానిక బిసీ కార్యాలయంలో జిల్లా కన్వీనర్ మాదాసు మురళీ అధ్వర్యం లో ఏర్పాటు చేసిన బిసి కులస్థుల సమావేశం ఆదివారం నిర్వహించారు.ఈ సమావేశానికి అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు రాజ్ గోపాల్ యాదవ్ మాట్లాడుతూ బిసీలకు రాజకీయ పార్టీలని 50% కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం నియేజక వర్గం అధ్యక్షుడుగా పాణ్యం చిన్న సుబ్బా రాయుడు, గౌరవ అధ్యక్షుడుగా అగ్గరపు శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడిగా కే నాగరాజాచారి, కోశాధికారి తాటి శ్రీనివాసులును నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు చంద్రమౌళి, కృష్ణ యాదవ్, జిల్లా వర్కింగ్ అధ్యక్షులు శ్రీనివాస ఆచార్య, జిల్లా కార్యదర్శి వడ్డే బాల పెద్దయ్య, నాయకులు మేకల సుబ్బారామయ్య, వెంకటసుబ్బయ్య, గంగాధర్ పాల్గొన్నారు.

## శ్రమదానంతో చెత్తా చెదారాన్ని ఊడ్చిపడేశారు



తంబళ్లపల్లె, అక్టోబరు, 1, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం నేషనల్ గ్రీన్ కోర్, రాష్ట్ర ప్రభుత్వ ఏకో స్వచ్ఛతలో భాగంగా ప్రధాని, సీఎం, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి నెల 1వ తేదీ ఒక గంట పాటు శ్రమదానంలో భాగంగా తంబళ్లపల్లె మండలంలోని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లోని చెత్తా చెదారాన్ని విద్యార్థులు సహకారంతో అధికారులు, ప్రజా ప్రతినిధులు ఊడ్చి పడేశారు. ఎంపీడీవో సురేంద్రనాథ్, ఎంఈవో త్యాగరాజు నేతృత్వంలో కేజీబీవీ, ట్రైబల్ స్కూలు, చెట్ల వారిపల్లి పాఠశాల ఆవరణలో ఐక్యంగా శ్రమదానంతో పారిశుద్ధ్యం పనులు చేపట్టారు. సచివాలయాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, వాలంటీర్లు, ఉపాధ్యాయులు శ్రమదానంతో శుభ్రం చేశారు.కార్యక్రమంలో మండల స్థాయి అధికారులతో పాటు ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్లకు ఘన సన్మానం

తంబళ్లపల్లె, అక్టోబరు, 1, ప్రభాతవార్త:



ఎన్నికల కమిషన్ సీనియర్ సిటిజెన్ల దినోత్సవం సందర్భంగా ఆదివవారం తంబళ్లపల్లె తహసీల్దారు కార్యాలయంలో సీనియర్ సిటిజెన్లను తహసీల్దారు ఘనంగా సన్మానించారు. ఉదయం కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసులు మండలంలోని పలువురు సీనియర్ సిటిజన్లను దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. సీనియర్ సిటిజన్ల ఓటు ప్రాధాన్యతను వివరిస్తూ వారి ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఓటు హక్కు లేని వారు ఓటు హక్కు పొంది వంద శాతం పోలింగ్ జరిగేలా అవగాహన పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు మాధవరెడ్డి, పూజారి వెంకటరమణ, శ్రీనివాసులు, భద్ర, వీఆర్‌ఏలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మర్రికుంటపల్లెలో స్వచ్ఛతా కార్యక్రమం



కలికిరి, అక్టోబరు, 1, ప్రభాతవార్త:

మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో జాతిపిత మహాత్మ గాంధీ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని కార్యక్రమాలన్ని ఎ.రెడ్డిరామ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని కలికిరి మండలం తహసీల్దార్ భాగ్యలత ప్రారంభించారు. అనంతరం పంచాయతీలో ర్యాలీ నిర్వహించి స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పంచాయతీలోని పాత హరిజనవాడలో డ్రైనేజీ కాలువలు శుభ్రపరిచి క్లోరినేషన్ చేశారు. మర్రికుంటపల్లె రోడ్డులో శ్రమదానం చేసి రోడ్డుకు ఇరువైపులా శుభ్రం చేశారు. కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి గాయత్రి, సచివాలయం కార్యదర్శి జనీపా రాణి, ఏఎన్ఎం రమాదేవి, మహిళా పోలీస్ దాక్షాయణి, వెటర్నీ అసిస్టెంట్ కృష్ణవేణి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రశాంతి, ఆశా కార్యకర్తలు సుమలత, మంజుల, సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

## చికెన్, మటన్‌లు విక్రయిస్తే చర్యలు తప్పవు

– ఎస్సై ఎస్‌కే రహీముల్లా

కలికిరి, అక్టోబరు, 1, ప్రభాతవార్త:



జాతి పిత మహాత్మ గాంధీ జయంతి ఈనెల 2న జరగనున్న నేపథ్యంలో మండల కేంద్రంలో కానీ, పంచాయతీలలో కాని చికెన్, మటన్‌లు విక్రయించకుండా నిషేధించినట్లు ఎస్సై ఎస్‌కె.రహీముల్లా తెలిపారు. ఎవరైనా అతిక్రమించి విక్రయిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో భాగంగా ఆదివారం తమ సిబ్బందితో చికెన్, మటన్ సెంటర్ యజమానులకు ముందస్తుగా నోటీసులు అందించారు.కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ కొండప్ప, కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, గిరి,పోలీసులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులచే స్వచ్ఛభారత్

మదనపల్లె, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపుమేరకు దేశ వ్యాప్తంగా బిజెపి కార్యకర్తలు చేపడుతున్న స్వచ్ఛతా కార్యక్రమాన్ని ఆదివారం బిటి కళాశాల ఆవరణంలో చేపట్టారు. బిజెపి యువమోర్చా రాష్ట్ర నాయకులు బండి ఆనంద్, ఎల్లంపల్లి ప్రశాంత్, జర్మనీరాజుల ఆధ్వర్యంలో జాతీయ గీతాన్ని అందించినటువంటి రవీంద్రనాథ్ ఠాగూర్ బసచేసిన కుటీరాన్ని రంగులతో అలంకరించి భవనం చుట్టూ పరిసరాలను శుభ్రం చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు హరిక్రిష్ణ, వేణుగోపాల్, అంజనాచౌదరి, భవాని, మల్లేనాయక్, మధుసూదన్ పాల్గొన్నారు.

## శరవేగంగా శ్రీక్రిష్ణదేవరాయుల విగ్రహ నిర్మాణ పనులు

మదనపల్లె, అక్టోబర్ 1 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న వైజంక్షన్‌లో శ్రీక్రిష్ణదేవరాయుల విగ్రహ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఆదివారం విగ్రహ పనుల ఏర్పాట్లును బిటి కళాశాల కరస్పాండెంట్, బలిజసంఘం నాయకులు వైఎస్.మునిరత్నం, రాష్ట్ర యువకాపునాడు అధ్యక్షులు మిద్దింటి కిషోర్, మహర్షి భాస్కర్‌లు పనులను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో మంత్రి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషాల చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అందేరాజన్న, దాబాకిషోర్‌లు పాల్గొన్నారు.

## అనిబిసెంట్ సేవలు చిరస్మరణీయం

మదనపల్లె, అక్టోబర్ 1 ప్రభాతవార్త :



పట్టణంలోని బిసెంట్ థియోసాఫికల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం కళాశాల నిర్మాత డాక్టర్ అనిబిసెంట్ 176వ జయంతి వేడుకలు జరుపుకొన్నారు. కళాశాలలోని బిసెంట్ హాలులో డాక్టర్ అనిబిసెంటమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె చేసిన సేవలను స్మరించుకొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి మూడే దామ్లా నాయక్ మాట్లాడుతూ అనిబిసెంట్ సేవలపై కళాశాల సిబ్బందితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, సిబ్బంది పాల్గొని కళాశాలకు పూర్వవైభవం తేవాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సభ్యులు అందరూ వారివారి కళాశాలకు ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకొన్నారు. కళాశాల అభివృద్ధికి తమవంతు సాయం అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## చేతికి సంకేళ్ళతో టిడిపి నాయకులు నిరసనలు

18వ రోజుకు చేరిన రిలేనిరాహారదీక్షలు



మదనపల్లె, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసిస్తూ బాబుతో మేముసైతం రిలే నిరాహారదీక్షలో భాగంగా టిడిపి నాయకులు చేతులకు నల్లకండువాలతో సంకెళ్ళు వేసుకొని నిరసనలు వ్యక్తం చేశారు. పట్టణ మీపంలోని అన్నమయ్య సర్కిల్‌లో చేపడుతున్న రిలేనిరా హారదీక్షలు ఆదివారం 18వ రోజులకు చేరింది. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ రాజకీయంగా చంద్రబాబునాయుడును ఎదుర్కోలేకనే కక్షసాధింపుతో అక్రమ అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. న్యాయానికి సంకెళ్ళు వేసి రాష్ట్ర అభివృద్ధికి సంకెళ్ళు వేశారని, నాలుగేళ్ళల్లో రాష్ట్రం ఎంతో వెనుకబడిందన్నారు. కక్షసాధింపు లకు ప్రభుత్వం ఇకనైనా స్వస్థి పలకాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంటులో అవినీతి జరిగిందనేది వైసిపి అసత్య ప్రచారం చేస్తోందన్నారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు బుద్ది చబుతారన్నారు. మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ భవాని ప్రసాద్, నాయకులు నీలకంఠ, మోడెం సిద్దప్ప, చిన్నబాబు, రామక్రిష్ణ, యశశ్వి రాజ్, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, ఎస్.ఎం.రఫి, మేకల రెడ్డిశేఖర్, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకురాలు, పాల్గొన్నారు.

## వెలుగుస్కూల్‌చే రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛభారత్

మదనపల్లె, అక్టోబర్ 1 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని వెలుగు ప్రత్యేక పాఠశాలలో మదనపల్లె రైల్వేస్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంతో మినిస్టిరిఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎన్‌ఫోర్‌మెంటు ఆదేశాల మేరకు స్వచ్ఛత హైవేసేవా అన్న కార్యక్రమాన్ని చేపట్టారు. మహాత్మగాంధీ జయంతి సందర్భంగా దేశ వ్యాప్తంగా ఆదివారం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వెలుగు చిన్నారులు, సిబ్బంది కలసి రైల్వేస్టేషన్‌లో ఉన్న చిల్డ్రన్‌పార్కులు, రైల్వే ఆసుపత్రి, రైల్వే ట్రాక్, స్టేషన్ చుట్టూఉన్న పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సూపరిండెంట్ బాబ్‌జాన్, స్టాఫ్ ఆనందకుమార్, త్రిలోక్, నాగసాయినాథ్, శివప్ర సాద్, వెలుగు సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారి పాల్గొన్నారు.

## ఉమ్మడి చిత్తూరుజిల్లా అండర్-19 స్కూల్‌గేమ్స్‌జట్లు ఎంపిక

మదనపల్లెక్రైం, అక్టోబర్ 1 ప్రభాతవార్త :



ఉమ్మడి చిత్తూరుజిల్లా మదనపల్లెలో అండర్-19 బాస్కెట్‌బాల్, నెట్‌బాల్, పుట్‌బాల్, జిల్లా బాలబాలికల జట్లు ఎంపిక చేశామని అండర్-19 స్కూల్‌గేమ్స్ కార్యదర్శి జయరామయ్య తెలిపారు. ఈ స్కూల్‌గేమ్స్ బిటి కళాశాల మైదానంలో బాస్కెట్‌బాల్, నెట్‌బాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో పుట్‌బాల్ నిర్వహించారు. ఈ క్రీడల్లో సుమారు 200మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన క్రీడాకారులను మదనపల్లె బాస్కెట్‌బాల్ అసోసియేషన్, అన్నమయ్య పుట్‌బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఎంపిక చేశామని ఆర్గనూజర్ నాగరాజు, సుధాకర్‌లు తెలిపారు. ఈ ఎంపిక కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సురేష్‌బాబు, అజీమ్, అన్సర్, నటరాజ, మురళి, దిలీఫ్, కమలేష్, వెంకటరమణారెడ్డిలు పాల్గొన్నారు.

## మదనపల్లె విద్యార్థి నవోదయకు ఎంపిక

మదనపల్లెక్రైం, అక్టోబర్ 1 ప్రభాతవార్త :



నవోదయ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి మదనపల్లె విద్యార్థి ఎంపిక అయ్యాడు. ఇటీవల నిర్వహించిన నవోదయ పరీక్షల్లో పట్టణంలోని నీరుగట్టువారిపల్లెకు శీనా కుమారుడు రెడ్డిభరత్ అనే విద్యార్థి ప్రతిభ కనపరచి ఎంపికయ్యాడు. ఈ విద్యార్థి స్థానిక సొసైటీకాలనీలోని మల్లికార్జున సైనిక్ నవోదయ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందాడు. ఈ నేపథ్యంతో ప్రవేశ పరీక్ష అనంతరం ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించి నవోదయకు ఎంపికయ్యాడు. ఈ క్రమంలో విద్యార్థిని కోచింగ్ సెంటర్ నిర్వాహకులు మల్లికార్జున, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు అభినందించారు.

## ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

మదనపల్లెక్రైం, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

తిరుపతిలోని అమర హాస్పిటల్‌లో ఈనెల 6న ప్రపంచ పాల్సిడే సందర్భంగా నిర్వహిస్తున్న సెరిబ్రల్ పాల్సీ ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగులకు ఉచిత చెకప్‌తో పాటు ఆపరేషన్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 3నుంచి 10వ తేది వరకు శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నారులు ప్రాకడం, నడవడం లేదా మాట్లాడకపోవడం, కండరాల్లో బలం, సమతుల్యత లేకపోవడం, వణుకు, అసంకల్పిత కదికలు, మూర్ఛ, జ్ఞాపకశక్తి, ఎముకలు, నరాల సమస్యలపై ఏడురోజులు పాటు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. వ్యాధి నిర్ధారణ రోగులకు ఉచితంగా శస్త్రచికిత్స చేస్తున్నట్లు వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి సిఈఓ వేణుగోపాల్, మార్కెటింగ్ మేనేజర్ నరసింహులు పేర్కొన్నారు.

## శ్రీజ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో వర్క్‌షాపు



మదనపల్లెక్రైం, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీ జ్ఞానాంబిక కళాశాలలో గతనెల 25నుంచి 30వ తేది వరకు ఏపి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమి నాందిపౌండేషన్ ఆధ్వర్యంలో సాఫ్ట్‌స్కిల్స్‌పై ఆరురోఉలు పాటు వర్క్‌షాపు నిర్వహించారు. ఈ వర్క్‌షాపుచే వివిధ సంస్థల్లో హెచ్‌ఆర్‌గా ఎలా రాణించాలో, కమ్యూనికేషన్స్ స్కిల్స్ ఎలా పెంపొందించుకోవాలో వంటి విషయాలపై నేర్పించడం జరిగింది. ఈ వర్క్‌షాపును శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటి ఇంటర్నషిప్ నోడల్ అధికారి లక్ష్మీపతి సందర్శించి విద్యార్థినులకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల కరస్పాండెంట్ ఆర్.గురుప్రసాద్ మాట్లాడుతూ ఈ అవకాశం చాలా మంచిదని కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలని కార్పోనరేట్‌కు సరిపోయే స్కిల్స్ లేనిపరిస్థితుల్లో రాణించడం కష్టమని తెలిపారు. ఈ వర్క్‌షాపుద్వారా మీకు వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ రాఘవేంద్ర కుమార్, ఇంటర్నషిప్‌కోఆర్డినేటర్ మౌలాళి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనావాసాలలో వుండే ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలి : డిపిఒ వరలక్ష్మి

గుర్రంకొండ, అక్టోబర్ 1, ప్రభాతవార్త :



మారుమూల గ్రామాలలో వుండే ప్రజలు, జనావాసాలలో వుండే ప్రజలు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని డిపిఒ వరలక్ష్మి అన్నారు. ఆదివారం స్వచ్ఛతాహిసేవ, స్వచ్ఛతహిసేవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిపిఒ వరలక్ష్మి, సర్పంచ్ జమీర్‌అలీఖాన్, జెడ్‌పిటిసి ముక్తియార్‌అలీఖాన్,ఎంపిపి అప్పల్ల, సింగిల్‌విండ్ అధ్యక్షులు నక్కా చంద్రశేకర్‌లు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా వుంటేనే ప్రజలు ఆరోగ్యంగా వుంటారని, అందుకు స్వచ్ఛతాహిసేవ కార్యక్రమాన్ని దృష్టిలో వుంచుకొని విధిగా పరిసరాలను తమవంతుగా భాధ్యత వహించాలి. చెత్తను కూడా ఎక్కడబడితే అక్కడ వేయకుండా చెత్తకుండీలలోనే వేసి మానవాళికి ముప్పు రాకుండా చూసుకోవాల్సిన భాధ్యథ మన అందరిపై వుందని అన్నారు. విధ్యార్థులు వేసిన వేషధారణలు, వివిధ అలంకరనలతో ప్రజలను ఆకట్టుకొన్నాయి. వారికి బహుమతులు కూడా ప్రధానం చేయడం జరిగింది. మువ్వన్నెల జెండా 300ల మీటర్ల కుపైగా విధ్యార్థులు బస్టాండు గుండా తీసుకెళ్ళడం ప్రత్యేక ఆకర్షనగా నిలిచింది. కార్యక్రమంలో ఎంపిటిసి ఖధీర్, డిఎల్‌పిఒ నాగరాజు, కార్యదర్శులు విశ్వనాధ, ఎంపిడిఒ వెంకటేశ్వర్‌లు, తహశీల్దార్ ఖాజాబి, నూర్, జమీర్, ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏక్ తారీక్ ఏక్ గంట ఏక్ సాది నినాదంతో శ్రమదాన కార్యక్రమం



పీలేరు, అక్టోబరు 01 ప్రభాతవార్తః

ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు సోమవారం గాంధీ జయంతిని పురస్కరించి గాంధీ ఆశయాలను గౌరవిస్తూ ఒక రోజు ముందు అక్టోబరు 1వ తేదీ స్వచ్ తా హి సేవ కార్యక్రమంలో భాగంగా ఏక్‌తారీక్ ఏక్ గంట ఏక్ సాధి నినాదంతో ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు స్థానిక జడ్పీహెచ్‌ఎస్ కోటపల్లె(బాలుర) ఆవరణలో శ్రమదానం కార్యక్రమం జరిగింది. పిచ్చి మొక్కలు ముళ్లపొదలు తొలగించారు. జేసీబీ పెట్టి క్రీడా మైదానాన్ని చదును చేపించారు. వివిధ రకాల మొక్కలను నాటారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శివశంకరయ్య అధ్యక్షతన జాతీయ రహదారులు, జీఆర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టు లిమిటెడ్ ఆధ్వర్యంలో జరిగింది. పైకార్యక్రమాన్ని వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు డైరెక్టర్ నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా తిరుపతి వారు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ నిర్మించాలంటే మురికి కాలువలో చెత్త చెదారం వేయరాదు. మన ఇంటినే కాక పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి. ప్రతి ఇంటిలో మొక్కలు పెంచి కాలుష్యాన్ని నివారించాలి, మహాత్మాగాంధీజీ కలలు కన్న స్వచ్ఛ భారతావనిని నిర్మించే విధంగా మనమంతా ముందుకు వెళ్లాలన్నారు. క్లీన్ ఇండియా గ్రీన్ ఇండియా గురించి వివరించారు. స్వచ్ఛ భారతావని కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో వెంకటేశ్వర్లు, నాగేంద్రబాబు, రవికుమార్, మాల్వియా, ప్రవీన్, పాండురంగారావు, పాఠశాల బోధన సిబ్బంది చంద్రారెడ్డి, సుదర్శన్, బాబునాయక్, నాగరాజు, ఆంజిరెడ్డి, రామమోమన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానం





వేంపల్లె, అక్టోబరు 01, ప్రభాతవార్త :

ఆలిండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ (ఐటా) జిల్లా శాఖ తరపున జిల్లాలో ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెస్తూ అంకితభావంతో పనిచేస్తూ ఆదర్శవంతంగా ఉన్న 13మంది ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని కడపలోని బెల్లం మండి వీధిలోని మదరసా బెహరాలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, ఐటా జాతీయ ప్రధాన కార్యదర్శి ముంతాజ్ అలీచే ఘనంగా సన్మానించి ఐడియల్ టీచర్ అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా మాట్లాడుతూ అవార్డులను ఆశించకుండా ఆదర్శవంతంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఐటా ఎంపిక చేసి సన్మానించడం గొప్పవిషయం అన్నారు. భావి పౌఉలను తయారు చేసే ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ ఆదర్శవంతంగా ఉండాలని తెలిపారు. ఐటా జాతీయ ప్రధాన కార్యదర్శి మీరు ముంతాజ్ అలీ మాట్లాడుతూ దేశంలో ఏకైక జాతీయ ఉపాధ్యాయ సంఘం ఐటా అన్నారు. ఈ సంఘం కేవలం ఉపాధ్యాయుల హక్కుల కోసమే కాకుండా ఆదర్శ సమాజ నిర్మాణం కోసం పనిచేస్తుందని తెలిపారు. సెప్టెంబరు 24 నుండి అక్టోబరు 15వ తేదీ వరకు నేషనల్ ఎడ్యుకేషనల్ క్యాంపెయిన్ పేరిట ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో సమాజం పట్ల బాధ్యత పెంపొందించడానికి ఒక ఉద్యమాన్ని నడుపుతోందని తెలిపారు. ఐటా ఆతీయ కార్యదర్శి షాకీర్ హుసేన్ మాట్లాడుతూ ఐటా ఉపాధ్యాయులకు అప్‌డేట్ నాలెడ్జ్ ఇవ్వడం కోసం వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటుందని, తద్వారా ఉపాధ్యాయులు మెరుగైన బోధన చేయగలరన్నారు. ప్రవక్త మహమ్మద్ జీవిత చరిత్రపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ఉత్తములుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఐటా జిల్లా అధ్యక్షుడు నజీర్ మాట్లాడుతూ ఈ లక్ష్యాలను సాధించడానికి అందరికీ ఆదర్శవంతంగా ఉండటానికి ఐటా ఎల్లప్పుడూ ప్రయత్నిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఐటా జిల్లా గౌరవాధ్యక్షుడు మౌలానా గౌస్ మొహిద్దిన్ నిజామీ, జిల్లా కార్యదర్శి అబ్బాస్ అలీ, రాష్ట్రట్రెజరర్ ఫయాజుల్ రెహమాన్, జేఐహెచ్ అధ్యక్షులు ఖాదర్‌వలి,జిల్లా నలుమూలల నుండి హాజరైన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏక్ తారీక్ ఏక్ గంట ఏక్ సాధి నినాదంతో శ్రమదానం





కలికిరి, అక్టోబరు, 1, ప్రభాతవార్త:

ప్రధాని మోదీ పిలుపు మేరకు గాంధీ జయంతి అక్టోబరు 2ను పురస్కరించుకొని గాంధీ ఆశయాలను గౌరవిస్తూ ముందు రోజు ఆదివారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా ఏక్ తారీక్ ఏక్ గంట ఏక్ సాథి నినాదంతో ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు స్థానిక ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో శ్రమదానం కార్యక్రమం జరిగింది. పై కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా డీపీఎంవో డా.లోకవర్ధన్, కలికిరి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వి.ఉదయ్ కిరణ్, సీఆర్‌పీఎఫ్ దళ సిబ్బంది, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, పీఐయూ, తిరుపతి, జీఆర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టు లిమిటెడ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.25వేలు ఆపరేషన్‌కు సాయం చేసిన ముక్కా రూపానందరెడ్డి తనయుడు

ఒబులవారిపల్లె, అక్టోబరు 1, ప్రభాతవార్త:

మంగంపేట పంచాయతీ అయ్యపురెడ్డిపల్లికి చెందిన నారదాసు నారాయణ కుమారుడు నారదాసు వెంకటేష్ చేయి ఆపరేషన్‌కు ముక్కా రూపానందరెడ్డి తనయుడు ముక్కా సాయివికాస్‌రెడ్డి చేతుల మీదుగా నారదాసు నారాయణకు చెక్కు ద్వారా రూ.25వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, షేక్ మహబూబ్ బాషా, కిరణ్, వెంకటేష్ పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్‌లో బిజెపినాయకులు

రామసముద్రం, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

మండలంలోని పెద్దకురవపల్లె పంచాయితీలో బిజెపి నాయకులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్త, చెదారం, పిచ్చిమొక్కలు తొలగించారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణంశెట్టి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్నాయో లేదా విచారించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీరకుమార్‌నాయుడు, బండి ఆనంద్, చలపతి, శేఖర్, శివశంకర్, రాజేష్; నాగేష్, శశి, వర్మ, హరి, సుబ్రమణ్యంనాయుడు, క్రిష్ణ, రామక్రిష్ణ, సాంబ, మంజు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి

ఎంపిపి రమణారెడ్డి



రామసముద్రం, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని మండల వైస్ ఎంపిపి రమణారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని కేసిపల్లె పంచాయితీ జడ్పిహైస్కూల్, సచివాలయంలో వైస్ ఎంపిపి రమణారెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, ఈఓఆర్‌డి సుధాకర్‌రెడ్డి, సెక్రటరీ గోవర్ధన్‌రెడ్డిలచే సచివాలయంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బావితరాలకు కాలుష్యం లేని పర్యావరణాన్ని అందించాలన్నదే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. మొక్కలు విరివిగా నాటి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. పదిరోజుల పాటు మండలంలో స్కూల్స్, కళాశాలలు, సచివాలయాలు స్వచ్ఛభారత్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## వైఎస్‌ఆర్‌సీపీ మండల కన్వీనరుగా జగదీశ్వర్‌రెడ్డి

కొండాపురం, అక్టోబరు 01, ప్రభాతవార్త :



కొండాపురం మండల వైఎస్‌ఆర్‌సీపీ కన్వీనరుగా చౌటపల్లె గ్రామానికి చెందిన వెంగళజగదీశ్వర్‌రెడ్డిని కేంద్ర కార్యాలయం నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్‌ఆర్‌సీపీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరినీ పార్టీ పెద్దలు గుర్తు పెట్టుకుని తగిన న్యాయం చేస్తారన్నారు. తాను వైఎస్‌ఆర్‌సీపీ ఆవిర్భవించినప్పటి నుండి పార్టీలో సామాన్య కార్యకర్తగా పనిచేసి పార్టీ కోసం కష్టపడ్డానని, తాను పార్టీకి చేసిన సేవలను గుర్తించి వైఎస్‌ఆర్‌సీపీ ఇల్లా అధ్యక్షులు సురేష్‌బాబు, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే మూలి సుధీర్‌రెడ్డిలు తన సేవలను గుర్తించి తనకు సముచిత స్థానం కల్పించడానికి కేంద్ర కార్యాలయం దృష్టికి తీసుకువెళ్లి తనను మండల కన్వీనరుగా ఎంపిక చేసినందుకు పార్టీ పెద్దలకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ కోసం శాయశక్తులా కృషి చేసి పార్టీని ఏకతాటిపై ముందుకు నడపడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

## మద్యం, మాంసం విక్రయిస్తే కఠిన చర్యలు

కొండాపురం, అక్టోబరు 01, ప్రభాతవార్త :

గాంధీ జయంతి సందర్భంగా మండలంలో ఎక్కడా మద్యం, మాంసం విక్రయాలు జరపకూడదని కొండాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టరు వేణుగోపాల్ తెలిపారు. మండలంలో ఎక్కడైనా మద్యం, మాంసం విక్రయాలు జరిపినట్లైతే కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే తమ దృష్టికి తేవాలన్నారు. ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి

సంబేపల్లె, అక్టోబరు 1, ప్రభాతవార్త:



మండల పరిధిలోని గురిగింజగుంట గ్రామంనాయనవారిపల్లికి చెందిన గురిగింజగుంట మల్లప్పనాయుడు దశదిన కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి పాల్గొని ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన వెంట టీడీపీ మండల అధ్యక్షులు చిన్నరెడ్డి యాదవ్ టీడీపీ కొండారెడ్డి, శేఖర్ నాయుడు,కృష్ణం నాయుడు పాల్గొన్నారు.

## పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం

కడప వైద్యవిభాగం, అక్టోబరు 1, ప్రభాతవార్త:

కడప నగరం పద్మశాలీ సంఘం భవనంలో ఆదివారం ఉచిత వైద్య మెగా శిబిరం జరిగింది. పద్మశాలీయ సంఘం జిల్లా అధ్యక్షులు అవ్వారు సుబ్బరాయుడు, ఉక్కడాల పద్మనాభ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. యశోధ ఆసుపత్రి వారు ఉచిత వైద్య శిబిరానికి వచ్చి ప్రజలకు ఈసీజీ, ఏకో, బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 300 మంది వైద్యపరీక్షలు చేయించుకున్నారు. సంఘం నాయకులు జానపాటి యానాదయ్య, రమణయ్య, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళీ సమేత వీరభద్రాలయంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు



రాయచోటి, అక్టోబరు 1, ప్రభాతవార్త:

దక్షిణ కాశీగా పేరొందిన భద్రకాళీ సమేత వీరభద్రాలయంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ ఛైర్మన్ పోలంరెడ్డి విజయ, ఈఓ రమణారెడ్డిలు పూర్ణకుంభ స్వాగతం పలికారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## మాజీ సీఎం అక్రమ అరెస్టుకు అమీర్‌బాబు, లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో నిరసన



కడప వైద్యవిభాగం, అక్టోబరు, 1, ప్రభాతవార్త:

కడప నగరంలోని తొలి గడప దేవుని కడప శ్రీలక్ష్మీ కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తెదేపా నేతలు మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు కలిసి 101 టెంకాయలు కొట్టి చంద్రబాబునాయుడు త్వరగా విడుదల కావాలని కోరుకున్నారు. నగర నియోజకవర్గ అధ్యక్షుడు, తెదేపా నాయకుడు వి.ఎస్. అమీర్‌బాబు, ఆలంఖాన్‌పల్లె తెదేపా సీనియర్ నాయకుడు లక్ష్మిరెడ్డిల ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రిలే నిరాహారదీక్షలో పాల్గొని దీక్షలోని వారికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. 1, 5, 6, 9, 14, 15, 10, 22, 25, 28, 38, 39, 48, 50 డివిజన్ల ఇన్‌ఛార్జిలు, జనసేన నాయకులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వచ్ఛత పాక్వాడాతో పరిసరాలు పరిశుభ్రం

రాయచోటి, అక్టోబరు, 1, ప్రభాతవార్త:



స్వచ్ఛత పాక్వాడా కార్యక్రమం ద్వారా పరిసరాలు పరిశుభ్రమవుతాయని ప్రజా చైతన్య సేవా సంఘం ప్రాజెక్టు డైరెక్టర్ గడికోట చెన్నారెడ్డి అన్నారు. రాయచోటి పట్టణం శ్రీరాంనగర్ వీధిలో ఆదివారం జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ యూనిట్ ఆదేశాల మేరకు సంస్థలోని సభ్యులు పరిసరాలు పరిశుభ్రం చేశారు. ముఖ్యంగా చెత్తను ఎత్తివేయడం, పిచ్చి మొక్కలు తొలగించడం, రక్తదానం చేయడం జరిగింది. రక్తదాతలకు పండ్లు, పండ్ల రసాలు అందజేశారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించి ప్రజల తోడ్పాటును అందిస్తామని చెన్నారెడ్డి చెప్పారు. అలాగే ప్రజలు కూడా తన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈగలు, దోమలు అభివృద్ధి చెందకుండా చూసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రివెంటేషన్ యూనిట్ ప్రాజెక్టు మేనేజర్ స్వాతి అవుట్ రీచ్ వర్కర్స్ సుహాసిని,చంద్రకళ, నాగేశ్వరి, విజయలక్ష్మి, అలాగే వీధిలోని వెంకటరామిరెడ్డి, మరియు ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతే మానవాళికి శ్రీరామరక్ష



జమ్మలమడుగు, అక్టోబరు, 1, ప్రభాతవార్త:

పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా ప్రధాని మోదీ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని బీజేపీ నాయకులు మేకల ఆంజనేయులు తెలిపారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణరెడ్డి పిలుపు మేరకు జమ్మలమడుగు ఎస్సీ కాలనీ పరిధిలోని శ్రీరామాలయంలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు కూడా ఆరోగ్యంగా ఉంటారని కావునా ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాగస్వరం, యువరాజ్, షేక్ షరీఫ్, నాసరి సురేంద్ర, ముని, బన్నీ, హర్ష, విజయ్, రాజులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి పల్లెను ప్రతి సంస్థలోనూ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం చేపట్టాలి



లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 1, ప్రభాతవార్త:

ప్రధాని మోదీ స్వచ్ఛతాహి సేవా స్వచ్ఛ భారత్‌లో భాగంగా ఆదివారం లక్కిరెడ్డిపల్లె కస్తూర్బా బాలికల పాఠశాలలో బీజేపీ మండల అధ్యక్షుడు వెంకటరామరాజు ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం డా.పాలగిరి శ్రీనివాస్‌రాజు శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.పాలగిరి శ్రీనివాస్‌రాజు మాట్లాడుతూ దేశ ప్రధాని మోదీ పిలుపు మేరకు ఈ కార్యక్రమాలు చేస్తున్నామని ఇందులో భాగంగా పబ్లిక్, ప్రైవేటు సంస్థాగత రంగాలకు చెందిన ప్రతి ఒక్కరూ ఒక గంట పాటు స్వచ్ఛందంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు శ్రమదానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె బీజేపీ మండల అధ్యక్షుడు వెంకటరామరాజు, రామచంద్రారెడ్డి, జిల్లా కిసాన్ ప్రధాన కార్యదర్శి జానం బాలాజీ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి ఓం ప్రసాద్ యాదవ్, మండల కార్యదర్శి ఆంజనేయులు, బిజేపీ సీనియర్ నాయకులు బత్తల హరిబాబు, పాఠశాల సిబ్బంది, ఉమామహేశ్వరి, తుమ్మలూరు రాధా వెంకట సుబ్బమ్మ, విద్యార్థులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారతి ఐ హాస్పిటల్లో అత్యాధునిక కంటి వైద్య సేవలు

(మొదటి పేజీ తరువాయి)



వైద్యానికి పెద్ద పీట వేస్తుందని తెలిపారు. అనంతరం డాక్టర్ హారిక రెడ్డి మాట్లాడుతూ మా హాస్పిటల్ నందు ఇన్ సైట్ రిఫ్లెక్టివ్ సెంటర్ ద్వారా కంటి అద్దాల అవసరం లేకుండానే మెరుగైన కంటి చూపు లభించగలదన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఏర్పాటుచేసిన ఈ విధానాన్ని నగర ప్రజలతోపాటు కడప జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. హాస్పిటల్ లో అత్యాధునిక వైద్య పరికరాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రెండు కళ్ళకు ఒకేసారి ఆపరేషన్ చేసే సౌకర్యం మా హాస్పిటల్ నందు ఉందని కూడా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ స్వరూప రాణి, డాక్టర్ శివతేజ రెడ్డి, నాగేంద్రారెడ్డి, పుర ప్రముఖులు, ప్రముఖ డాక్టర్లు పాల్గొన్నారు.

## రోడ్లపై తోపుడుబండ్లలో చికెన్ విక్రయాలు చేయరాదు

- వ్యర్థాలు రోడ్లపై వేస్తే జరిమానా విధిస్తాం..
- శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సుబ్రమణ్యం



బద్వేలు అర్బన్, అక్టోబరు 1, ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలో తోపుడు బండ్ల వ్యాపారులు చికెన్ అమ్మకాలు ఎక్కడ పడితే అక్కడ చేపట్టి రోడ్డుపై చికెన్ వ్యర్థాలు వేస్తే అటువంటి వ్యాపారులపై చర్యలు తీసుకొని జరిమానా విధిస్తామని శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సుబ్రమణ్యం అన్నారు. ఆదివారం పట్టణంలోని సిద్దవటం రోడ్డు, సీఎస్ఐ చర్చి, మాంసం విక్రయాలు జరుపుతున్న వ్యాపారస్థులకు శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సూచనలు, సలహాలు అందించారు. విక్రయాలతో పాటు వ్యర్థాలను రోడ్లపై వేయడం వల్ల రహదారులపై వచ్చే ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులు పడతారన్నారు. కావునా వ్యాపారులు రోడ్లపై కాకుండా ఏవైనా షాపులు ఏర్పాటు చేసుకొని ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు. మాంసం దుకాణాల వద్ద ప్లాస్టిక్ కవర్లు వాడితే వారికి జరిమానా విధిస్తామని తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడాన్ని ప్రజలు బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేస్త్రీలు ప్రసాద్, విష్ణు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలకు హాజరైన నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి దంపతులు

పీలేరు, అక్టోబరు 01 ప్రభాతవార్త:

పీలేరు నియోజకవర్గ పరిధిలో ఏకార్యక్రమం జరిగినా తమ సొంత కార్యక్రమంలా భావించి ఎలాంటి విభేదాలు లేకుండా అందరితో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొంటూ అందరి అభిమానాన్ని ఆకట్టుకుంటు నియోజకవర్గ ప్రజలందరికి మరింత దగ్గరగా ఉండి ఆకర్షణీయంగా నిలుస్తున్న తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి, నల్లారి తనూజారెడ్డి దంపతులు ప్రతి కార్యక్రమంలో పాల్గొనడం నియోజకవర్గంలో సంచలనంగా మారింది. మండలంలోని కావలిపల్లె పంచాయతీ ఆవులవారిపల్లెలో రఘునాథరెడ్డి కర్మక్రియలు, వాల్మీకిపురంలో ఆరు మడక గ్రామానికి చెందిన సురేంద్ర మాతమూర్తి మరణించడంతో కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు, కలికిరి పట్టణంలో ముస్లీం పెళ్లికి హాజరు వంటి కార్యక్రమాలతో నియోజకవర్గ పరిధిలో సుడిగాలి పర్యటన చేశారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా అభిమానులకు అండగా నియోజకవర్గ అభివద్దే ధ్యేయంగా తన గెలుపే లక్ష్యంగా నియోజకవర్గం పరిధిలో పట్టు సాధిస్తున్నట్లు ప్రజలు కూడా వచ్చే ఎన్నికల్లో పట్టం కట్టి పట్టాభిషేకం చేసే యోచనలో ఉన్నారనేది అందరి అభిప్రాయం ఉన్నట్లు తెలుస్తుందన్నారు.

## అన్నివర్గాల సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం



వేంపల్లె, అక్టోబరు 01, ప్రభాతవార్త :

అన్నివర్గాల సంక్షేమమే సీఎం వైఎస్ జగన్ లక్ష్యమని ఎంపీపీ రవికుమార్‌రెడ్డి అన్నారు. వేంపల్లె పక్కీరుపల్లె, వైఎస్ మదీనాపురం ఆటో వాహనదారులు ఎంపీటీసీ రహంతుల్లా ఖాన్ ఆధ్వర్యంలో జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి చేతుల మీదుగా ఆదివారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి వాహనదారుల ఇళ్లల్లో పండుగ వాతావరణం ఉందని ప్రతి ఒక్కరు సంతోషంగా ఉన్నారని వేంపల్లె జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, ఎంపీటీసీ రహంతుల్లా ఖాన్, మాజీ వార్డు సభ్యుడు ఖదిరుల్లా, ఆటో వాహనమిత్రదారులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి బీజేపీ ఒక శనిగ్రహం

- అసెంబ్లీ సమన్వయ కమిటీకన్వీనర్ల సమావేశంలో నర్రెడ్డి తులసిరెడ్డి



కడప వైద్యవిభాగం, అక్టోబరు 1, ప్రభాతవార్త:

రాష్ట్రానికి బీజేపీ ఒక శనిగ్రహంలా వైకాపా, టీడీపీలు రాహు కేతువులుగా దాపురించాయని మాజీ రాజ్యసభ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డా.నర్రెడ్డి తులసిరెడ్డి విరుచుకుపడ్డారు. ఆదివారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇంద్రభవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు కావాల్సిన అన్ని రంగులు ఉన్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం, చిన్నచూపు వల్ల నిర్మాణానికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ చేతిలో టీడీపీ, వైకాపాలు కీలుబొమ్మలని ఆయన చెప్పినట్లు తలలూపుతూ రాష్ట్రాన్ని అత:పాతాలానికి అణగదొక్కుతున్నారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. అక్టోబరు 6న కడప నగరంలో భారీ ర్యాలీ, సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ర్యాలీలో సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ కేంద్ర మంత్రి పల్లెంరాజు, ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు తదితరులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అసెంబ్లీల సమన్వయ కమిటీ కన్వీనర్లు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులకు ఘన సన్మానం

ఓబులవారిపల్లె, అక్టోబరు 1, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా 85 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులకు డిప్యూటీ తహసీల్దార్ ఎం.రామ్మోహన్ వీఆర్వోలు ఓబులవారిపల్లె జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో వృద్ధులను ఘనంగా సత్కరించి పూలమాలలు వేసి వారిని గౌరవించారు. అన్ని విధాలా ఆరోగ్యంగా ఉండడంతో పాటు ఓటు హక్కును వినియోగించుకుంటూ స్వచ్ఛభారత్ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తు న్నందుకు వారికి ఘనంగా సత్కరించారు. యువకులు స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు హరి, రామ్మోహన్ పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతే ధ్యేయంగా స్వచ్ఛతాహి కార్యక్రమాలు



పులివెందుల రూరల్, అక్టోబరు 01, ప్రభాతవార్త :

పరిసరాల పరిశుభ్రతే ధ్యేయంగా నాయకులు, అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, విద్యార్థులు పట్టణ పరిధిలో శ్రమదానం నిర్వహించారు. స్వచ్ఛతాహి సేవా భారతదేశ ప్రధాని నరేంద్రమోదీ పిలుపుమేరకు పులివెందుల మున్సిపాలిటీ, లయోలా ఎన్ఎస్ఎస్ యూనిట్, స్నేహిత అమృతహస్తం సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం పులివెందుల పట్టణంలోని శ్రీరంగనాథస్వామి ఆలయం, కూరగాయల మార్కెట్, ప్రాంతీయ ఆసుపత్రి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సెల్వరాజు ఆధ్వర్యంలో ప్రాంతీయ ఆసుపత్రి, అన్ని సచివాలయాల పరిధిల్లో ఆయా కౌన్సిలర్ల సహకారంతో వ్యవసాయ మార్కెట్ యార్డు, లయోలా కళాశాల, రాణితోపు, రాజారెడ్డి పార్కు, తదితర ప్రాంతాల్లో శ్రమదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, కమీషనరు నరసింహారెడ్డి, దేవస్థాన కమిటి ఛైర్మన్ సుధీకర్‌రెడ్డి, అంకాలమ్మ దేవాలయ ఛైర్మన్ నాగేంద్రప్రసాద్, నూర్‌బాషా సంఘం అధ్యక్షులు రసూల్, కౌన్సిలర్లు కోడిరమణ, కిషోర్, మహేశ్వర్‌రెడ్డి, కొండలరావు, శ్యామలాదేవి, కోఆప్షన్ సభ్యులు చంద్రమౌళి, లయోలా కళాశాల ప్రిన్సిపల్ అమల్‌రాజు, తదితరులు శ్రమదానం చేసి చెత్తాచెదారాన్ని ఎరివేసి మొక్కలకు పాదులు చేసి ఆయా పరిసరాలను శుభ్రం చేశారు. ముందుగా స్వచ్ఛతాహి సేవా ప్రతిజ్ఞ చేసి శ్రమదానం నిర్వహించారు.

## పరిశుభ్రతతోనే ప్రజారోగ్యం



గాలివీడు, అక్టోబర్ 1(ప్రభాతవార్త):

ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని సీడీపీఓ పద్మావతి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని గాలివీడు పంచాయతీలో స్వచ్ఛత ఈ సేవ అనే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇందులో భాగంగా గ్రామ సచివాలయం పరిసరాల్లోని వివిధ పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు వీధులలో ఉన్న చెత్తను తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా మరియు తన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పరిశుభ్రత లేకపోతే వివిధ రకాలైన వ్యాధులు సంభవించే అవకాశం కలదన్నారు. అనంతరం గర్భవతులకు శ్రీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమం మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శేఖర్‌నాయక్, అంగన్వాడీ సూపర్‌వైజర్లు, సచివాలయాల సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హే సేవా కార్యక్రమం

పీలేరు, అక్టోబరు 01 ప్రభాతవార్త:



స్థానిక సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ యూనిట్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హే సేవ కార్యక్రమాన్ని గాంధీ జయంతి పురస్కరించుకుని ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంటల మధ్య చేపట్టడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎన్‌సీసీ క్యాడెడ్సు కళాశాల ఆవరణాన్ని శుభ్రపరిచి మొక్కలు నాటారు. అనంతరం కళాశాల నుంచి ర్యాలీగా పట్టణంలోని గాంధీ విగ్రహం వద్దకు చేరుకుని విగ్రహాన్ని శుభ్రపరిచి పూలమాల వేసి స్వచ్ఛత హై సేవ ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు క్యాడెడ్స్ అందరూ ప్రతిజ్ఞ చేశారు. తదుపరి సీనియర్ అండ్ ఆఫీసర్ తేజ క్యాడెడ్సును ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మన పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిశుభ్రతగా ఉంచుకోవడమే ఈదేశానికి సేవ చేయటం అవుతుందన్నారు. విచక్షణా రహితమైన ప్లాస్టిక్ ఉపయోగం మానవాళికి ముప్పుగా మారిందని ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వినియోగాన్ని వీలైనంతగా తగ్గించుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎన్‌సీసీ క్యాడెడ్సు ఇతర విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ క్యాడెడ్సును కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి, అసోసి యేట్ ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ ఎం. వెంకటరమణయ్య అభినందించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

రామాపురం, అక్టోబరు, 1, ప్రభాతవార్త:

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందని కుమ్మరపల్లి సర్పంచ్ ముక్కోటి భారతి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఆదివారం స్వచ్ఛతా హి సేవా ఏక్ తారిక్ - ఏక్ గంటా కార్యక్రమంలో భాగంగా కుమ్మరపల్లి సచివాలయం ఆవరణంలో చెత్త తొలగింపు, పరిసరాల పరిశుభ్రతలో

కుమ్మరపల్లి పంచాయతీ ఆదర్శంగా నిలిచేలా సమిష్టి కృషి చేద్దామని ఆమె పిలుపునిచ్చారు. ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతోందన్నారు. చెత్తను రీ సైక్లింగ్ ద్వారా వ్యవసాయానికి ఉపయోగపడే విధంగా తయారు చేస్తున్నారన్నారు. పర్యావరణానికి హానికరంగా మారుతున్న ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ ఛైర్మన్ ముక్కోటి బసిరెడ్డి సచివాలయం సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గంగమ్మకు ఘనంగా బోనాలు

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 1, ప్రభాతవార్త:



మండలంలోని అనంతపురంలో వెలసిన గంగమ్మ తల్లికి ఆదివారం ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వారు అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఆలయ ఈవో రవీంద్రరాజు, ఛైర్మన్ నరసింహారెడ్డి భక్తులకు ప్రత్యేక ఏర్పాటు చేశారు. అమ్మవారి మూలవిరాట్టును ఆలయ అర్చకులు ఆదిమూలం రెడ్డియా చంద్రశేఖర్‌లు ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మధుసూదన్‌రెడ్డి, మార్కండేయ, నాగేశ్వరమ్మ, ఆలయ అర్చకులు రెడ్డయ్య, రామచంద్ర, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి రోజున మాంసం దుకాణాలు మూసివేయాలి

- మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి



బద్వేలు అర్బన్, అక్టోబరు 1, ప్రభాతవార్త:

గాంధీ జయంతి సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ కూడా మాంసందుకాణాలు,చేపల మార్కెట్ నిర్వహించకూడదని అలా నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అంతే కాకుండా జరిమానా విధిస్తామని మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి హెచ్చరించారు. మహాత్మగాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏడాది మాంసం విక్రయాలు ఎక్కడా నిర్వహించేలా వ్యాపారులు సహకరించే వారని ఈ ఏడాదికూడా అలాగే సహకరించాలని ఆయన కోరారు.

## ఐదుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్



ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 1, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు పట్టణం టీబీరోడ్డు నందు ఆదివారం ఐదుగురు పేకాట రాయుళ్లను అరెస్టు చేయడం జరిగిందని త్రీటౌన్ సీఐ నారాయణ యాదవ్ తెలిపారు. ఆయన వివరాల మేరకు మార్కెట్ యార్డ్ పక్కన ఐదు మంది పేకాట ఆడుతున్నట్లు పక్కా సమాచారం రావడంతో తమ సిబ్బందితో దాడులు చేయడం జరిగిందన్నారు. వారి వద్ద నుంచి రూ.23,210 నగదుతో పాటు పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నామని సీఐ తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు.

## నల్లగంగమ్మ తల్లికి బంగారు కాసుల దండ బహూకరణ



సంబేపల్లె, అక్టోబరు 1, ప్రభాతవార్త:

రాయచోటి అన్నమయ్య జిల్లాలో ప్రసిద్ధి గాంచిన సంబేపల్లెలోని శ్రీదేవరరాయి నల్లగంగమ్మ తల్లికి రాయచోటికి చెందిన విశ్రాంత కోర్టు ఉద్యోగి కాలాచిన్నకేశవులు, వారి కుమారుడు శివశంకర్‌లు 20 గ్రాములు 360 మి. గ్రాములు బంగారు కాసుల దండను బహూకరించారు. దాతలు, వారి కుటుంబ సభ్యులు చేత ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి తీర్థ ప్రసాదాలు అందించి దుశ్శాలువాలతో సత్కరించారు. ఈవో కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆకాశంలో గణేష్ ఆకారంలా మేఘాలు

జై..జై..గణేష్ అంటూ మొక్కులు

రామసముద్రం, అక్టోబర్ 1 ప్రభాతవార్త :



రామసముద్రం మండలంలోని పెద్దకురప్పల్లె పంచాయతీ తిరుమలరెడ్డిపల్లె వద్ద కొండ ప్రాంతాల్లో ఆకాశంలో మేఘాలు గణేష్‌రూపంలో కనిపించాయి. ఇక్కడ గత 12 రోజుల క్రితం వినాయక చవితి సందర్భంగా వినాయకుని ప్రతిమలు నిలిపి భక్తిశ్రద్దలతో పూజలు చేసి హారతులు ఇచ్చి 9 రోజుల అనంతరం వినాయక నిమజ్జనం చేశారు. వినాయక నిమజ్జనం సమయంలో సాయంకాలం సమయంలో రెండు రోజుల క్రితం కొండకింద ప్రాంతాల్లో వినాయకుని ఆకారంలా మేఘాలు కమ్ముకొని కనపించాయి. దీంతో అక్కడి ప్రజలు వినాయకుడు కనిపించాడని పూజలు చేశారు. మరో 10నిమిషాల వ్యవదిలోనే మేఘాలు కలిసిపోయాయి. ఈ దృశ్యాన్ని సెల్‌పోన్లలో బంధించారు.

## విధుల నిర్లక్ష్యం

-నలుగురు పోలీసు సిబ్బందిపై సస్పెన్షన్ వేటు
-ఉత్తర్వులు జారీ చేసిన ఎస్పీ సిద్ధార్ధ్ కౌషల్

కడప క్రైం, అక్టోబర్ 01, ప్రభాతవార్త:

వినాయక నిమజ్జనం బందోబస్తు విధుల్లో నిర్లక్ష్యం వహించిన నలుగురు పోలీసు సిబ్బందిని సస్పెన్షన్ చేస్తు ఆదివారం రాత్రి జిల్లా ఎస్పీ సిద్ధార్ధ్ కౌషల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎర్రగుంట్ల పంచాయతి పరిధిలో శనివారం వినాయక నిమజ్జనం సందర్భంగా జరిగిన ఊరేగింపులో అపస్మృతి చోటు చేసుకుంది. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన ఎస్పీ ప్రాథమిక విచారణ మేరకు బందోబస్తు విధులో పాల్గొన్న ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్ళు, ఒక కానిస్టేబుల్, ఒక హోంగార్డును సస్పెండ్ చేస్తు ఉత్తర్వులు జారీ చేశారు. అంతే కాకుండా ఎర్రగుంట్ల సిఐ ఈశ్వరయ్య,ఎస్ఐలు ప్రవీణ్‌కుమార్, కృష్ణంరాజు నాయక్‌లకు చార్జ్ మెమో ఉత్తర్వులను జారీ చేశారు.

వార్త



ప్రభాతవార్త న్యూస్ నెట్‌వర్క్
విలేకర్లు కావలెను
తెలుగు దినపత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దినపత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను
కావలసిన సెంటర్లు
అన్నమయ్య జిల్లా : బి.కొత్తకోట, పెద్దతిప్పసముద్రం, మొలకలచెరువు, నందలూరు, చిట్వేలి
వైఎస్ఆర్ జిల్లా : ముద్దనూరు, యర్రగుంట్ల, మైలవరం, పెద్దముడియం, బద్వేల్ రూరల్, జమ్మలమడుగు రూరల్, వల్లూరు, చెన్నూరు
ఇంటర్వ్యూ తేది : 02-10-2023
మీ పూర్తి బయోడేటాతో క్రింది చిరునామాలో సంప్రదించలరు
వార్త కార్యాలయం, హౌసింగ్ హోర్డు కాలనీ, కడప.
సెల్ : 9848787289, 9491490468.